నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

గురువారం 9-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 11 రూ॥ 6.00

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

తమిళనాడులో మూడు పార్టీల తరాటా!

అంతు చిక్కలేకపోతున్న ప్రజా నాడి

- టివికె ను అందరూ తక్కువ అంచనా వేస్తున్నారు.
- నాయకుడు లేని ఏఐడిఎంకె ను మోస్తున్నారు.
- డిఎంకె మీద పెద్దగా ప్రజా వ్యతిరేకత లేదు.
- అవినీతి ఆరోపణలు పెద్దగా ఎదురుకున్నది లేదు.
- టివికె వచ్చిన తర్వాత డిఎంకె గ్రాఫ్ డౌన్ అవుతూ వస్తోంది.
- ఏఐడిఎంకె కు బీజేపీ సపోర్ట్ చేయడం ప్లస్ పాయింట్.
- ఆ పార్టీకి అదే మరో రూపంలో మైనస్ పాయింట్.
- ఏఐడిఎంకె విచ్ఛిన్నం కావడం లో బీజేపీ దే కీలక పాత్ర.
- శశికళ ఏఐడిఎంకె లో లేకపోవడం ఆ పార్టీ కి మరింత దెబ్బ.



- తమిళనాడు లో 40 ఏళ్ల వయసు పై బడిన ఓటర్లు 2 కోట్లున్నారు.
- 28 ఏళ్ల వయసు లోపు వున్న ఓటర్లు కోటికి పైగా వున్నారు.
- కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వాళ్ళు 28 లక్షలున్నారు.
- అందులో ఓటు హక్కు వున్న విద్యార్థులు 12 లక్షలున్నారు.
- ఈ ఓటర్లలో 30 శాతం విజయ్ పార్టీకి కి ఓటు వేసినా టి వి కె ప్రభంజనం సృష్టించినట్లే.



- మాజీ సీఎం ఫలణి స్వామి డిఎంకె లో చేరిపోయారు.
- కమల్ హాసన్ రంగంలో లేడు. డిఎంకెకు సపోర్ట్ చేస్తున్నాడు.
- కాంగ్రెస్ పార్టీ కూడా డిఎంకె వెనకాల వుంది.
- ప్రకటించక పోయినా రజినీకాంత్ కూడా డిఎంకెకు సపోర్ట్ ఇచ్చినట్లే లెక్క.
- అనవసరంగా టివికె నాయకులు రజనీకాంత్ ను కెలికారు.
- రజనీకాంత్ అభిమానులు కూడా విజయ్ కి దూరమయ్యారు.
- విజయ్ ఒంటరి పోరు కూడా బలంగా నే వుంది.

డిప్యాక్, నేటిధాత్రి సంయుక్త సర్వేలో అనేక ఆసక్తికర అంశాలు

డిఎంకె

టివికె

ఏఐడిఎంకె బీజేపీ

తమిళనాడులో ప్రాంతీయపార్టీలదే హవా. అటు డిఎంకే, ఇటు ఏఐడిఎంల మధ్యేపోరు ప్రధానంగా సాగుతూ వస్తోంది. మధ్యలో కొన్ని పార్టీలు వచ్చినా వాటి ప్రభావం కూడ మధ్యలోనే ఆగిపోయింది .ఇప్పుడు తమిళన రాజకీయాల్లో మరొ సరికొత్త సంచలనం చేరింది. తమిళనాడులో సూపర్ స్టార్ విజయ్‌కు పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్‌వుంది. రజనీకాంత్, కమల్ హసన్‌లకన్నా ఇప్పటి జనరేషన్‌లో స్టార్‌గా వెలుగొందుతున్నారు. గత రెండు ఎన్నికల ముందు మరో సూపర్ స్టార్ విజయ్‌కాంత్ రాజకీయాల్లోకి వచ్చినా ఆయన కొన్నిసీట్లకే పరిమితమాయ్యరు. అనుకోకుండా ఆయన కాలం చేశారు. ఆ పార్టీ భవిష్యత్తు అంధకారంలో పడిపోయింది. అయితే తమిళనాడులో ఇప్పుడు మూడు పార్టీల మధ్య ప్రధాన పోటీ బలంగానే కనిపిస్తోంది. ఒక రకంగా ఎవరకి అంతు చిక్కని రాజకీయం సాగుతోంది. ఎన్నికలకు ఇంకా కొంత సమయం వుండడంతో ఎప్పుడు జనం నాడి ఎటు వైపు మళ్లుతుందో అన్నది కూడా అర్థం కాకుండా వుంది. నిన్నటి వరకు రెండు ప్రధాన పార్టీల మధ్యే ప్రధాన పోటీ వుంటుందని అందరూ అనుకున్నారు. డిఎంకే, ఏఐడిఎంకేలు రెండు బలమైన పార్టీలుగా పరిపాలన పంచుకుంటున్నారు. ఒకప్పుడు తమిళనాడు ప్రజలు ఒక పార్టీకి ఒక్కసారి మాత్రమే అవకాశమిచ్చేవారు. ఆ సంప్రదాయాన్ని మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత తిరిగి రాశారు. రెండుసార్లు రికార్డు విజయాలు సొంతం చేసుకున్నారు. కాకపోతే రెండోసారి ఆమె గెలిచినా కాని అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. తర్వాత కాలం చేశారు. దాంతో ఏఐడిఎంకే నాయకుడు లేని పార్టీగా మిగిలిపోయింది. పార్టీని నడుపుతుందనుకున్న శశికళ జైలు పాలైంది. ఇప్పుడు ఆమె మరో కొత్త పార్టీని ఏర్పాటు చేసుకున్నది. ఏఐడిఎంకేకుబలమైన నాయకుడు లేడనే చెప్పాలి. కాని పార్టీ మాత్రం ఎంతో కొంత బలంగానే వుంది. దేశంలో వున్న అన్ని రాష్ట్రాల ప్రజలు వేరు. తమిళనాడు ప్రజలు వేరు. ఎందుకంటే అక్కడ సినిమా నటులే ప్రజలకు ఆరాధ్యదైవాలు. జయలలిత బతికి లేకున్నా, ఆమెను కీర్తి శాశ్వతంగా వుంచేందుకు పార్టీ వుంది. ఆ పార్టీకి అభిమానులున్నారు. అందుకే ఆ పార్టీ ఇంకా బలంగా వుంది. ఆ పార్టీకి నాయకులు అవసరం లేదు. జయలలిత పేరు చాలు. ఆమె ఫోటో చాలు. అంతే ప్రజలు ఆదరిస్తారు. ఆ పార్టీని ఇంకా ఆదరిస్తున్నారు. కాకపోతే గత ఎన్నికల్లో డిఎంకేను తమిళనాడు ప్రజలు గెలిపించారు. స్టాలిన్ సుధీర్ఘ కాలం ఆశను ప్రజలు నెరవేర్చారు. దాంతో జయలలిత గతంలో అమలు చేసిన అన్ని పథకాలను సిఎం. స్టాలిన్ కొనసాగిస్తూ వస్తున్నారు. దాంతో జయలలిత అభిమానులను నుంచి డిఎంకే ఎక్కడా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి రాలేదు. పైగా ఇటీవల ఏఐడిఎంకే నాయకుడు, మాజీ సిఎం. ఫలణిస్వామి డిఎంకేలో చేరారు. దాంతో డిఎంకే బలం మరింత పెరిగిందని అంటున్నారు. కాకపోతే టివికే అధ్యక్షుడు విజన్‌ను తొలుత తక్కువగా అంచనా వేశారు. రోజులు గడుస్తున్న కొద్ది ఆయన ప్రభావం తమిళ రాజకీయాల్లో బాగా కనిపిస్తోంది. గత పదిహేను రోజులు క్రితం వరకు ఆయన ప్రభావం ఓ పదిహేను శాతం వుంటుందేమో అనుకున్నారు. 7 నుంచి 10 సీట్లు వస్తాయని అంచనా వేశారు. కాని ఇప్పుడున్న పరిస్థితుల్లో విజయ్ పార్టీ ప్రజల్లో దూసుకుపోతోంది. విజయ్ పార్టీ క్రియాశీలకమే కాదు, బలంగా మారుతున్నట్లు నేటిధాత్రి, డిప్యాక్ సర్వేలలో తేలింది. ఆయన అదికారంలోకి కూడా వచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. గత పదిహేను రోజుల క్రితం ఆయన ప్రభావం 15శాతం అనుకున్న వాళ్లు, ఇప్పుడు అది 35శాతం దాటినట్లు కనిపిస్తోంది. దాంతో తమిళ రాజకీయాల్లో మూడు ముక్కలాట బలంగానే కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా యువతలో విజయ్‌కు వున్న క్రేజ్ అంతా ఇంత కాదు. ఆ ప్యాటర్న్ వర్కౌట్ అయితే మాత్రం తమిళనాడులో విజయ్‌దే విజయం అంటున్నారు. కాకపోతే డిఎంకే బలమైన కూటమిగానే కనిపిస్తోంది. కాంగ్రెస్‌తో సహా, చిన్నా, చితక పార్టీలన్నీ డిఎంకే పార్టీకే మద్దతునిస్తున్నాయి. గతంలో రెండు సార్లు ఏఐడిఎంకే కు అవకాశమిచ్చిన తమిళ ప్రజలు ఆసారి కూడా మళ్లీ స్టాలిన్‌ను గెలిపిస్తారన్న నమ్మకం కూడా వుంది. పైగా డిఎంకే పార్టీకి వున్న పార్లమెంటు సభ్యుల నియోజకవర్గాలు కంచుకోటలుగా వున్నాయా? లేక విజయ్ మూలంగా ఆ కోటలు కూలిపోతాయా? అన్నది పెద్ద చర్చనీయాంశంగా మారిపోయింది. ఏఐడిఎంకే పరిస్థితి ఎలా వుంటుందన్నదానిపై కూడా ఉత్కంఠ నెలకొని వుంది. బలమైన నాయకులు లేకపోయినా ఆ పార్టీ బలంగా కనిపిండచం అందర్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కాకపోతే బిజేపి మద్దతు ఎంత వరకు ఆ పార్టీకి ఉపయోగపడుతుందో అన్నది చెప్పలేని పరిస్థితిలో వుంది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల రాష్ట్రాలలో బిజేపికి పెద్దగా పట్టులేదు. ఒక్క బెంగాల్, అస్సాంలలో తప్ప ఒంటరిపోరు చేయడం లేదు. పశ్చిమ బంగాల్‌లో పరిస్థితి మళ్లీ దిది వైపు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒక వేళ అక్కడ బిజేపి గెలిస్తే మాత్రం ఇక దేశంలో బిజేపికి తిరుగుండదు. వచ్చే ఎన్నికల్లోనూ బిజేపి గెలుపును అడ్డుకునే పరిస్థితి వుండదు. కాని ఒక వేళ ఓడిపోతే మాత్రం దాని ప్రభావం వచ్చే ఎన్నికల్లో తగ్గుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఇక దక్షిణాదిన తమిళనాడులో ఒకప్పుడు స్నేహంగా వున్న ఏఐడిఎంకే రెండు సార్లు ఓటమికి పరోక్షంగా కారణం బిజేపి. ఆ పార్టీకి చెందిన శశికళను జైలుకు పంపడం వల్ల ఆ పార్టీ ఇబ్బంది ఎదుర్కొన్నది. ఇప్పుడు ఏఐడిఎంకే వుందా? అంటే వుంది అనే పరిస్థితి తప్ప గెలిచేలా కనిపించడంలేదు. మూడోసారి డిఎంకే గెలిచి చరిత్ర సృష్టిస్తుందా? అని కూడా అంటున్నారు. ఇక కేరళలో ఎల్డీఎఫ్, యుడిఎఫ్‌లు నువ్వా నేనా అన్నట్లు హోరా హోరీగా తలపడుతున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు బిజేపికి మేలు కలుగుతాయా? లేక ఆశని పాతంగా మిగలుతాయా? అనేది కొద్ది రోజుల్లోనే తేలిపోతుంది. అయితే అమెరికా, ఇరాన్‌ల యుద్ధ ఫలితాలు బిజేపిని ఇరకాటంలోకి నెట్టేస్తాయా? లేక అది కూడా బిజేపికి అనుకూలంగా మారుతాయా? అనేది కూడా తేలుతుంది. తమిళనాడు ఎన్నికల్లో డిఎంకే గెలిస్తే తప్ప కాంగ్రెస్‌కు కొంత మేర మేలు జరుగుతుందని చెప్పొచ్చు. ఎందుకంటే కేరళలలో కాంగ్రెస్ గెలిస్తే, తమిళనాడులో డిఎంకే గెలవడం కూడా కాంగ్రెస్‌కు ఎంతో అవసరం. ఏది ఏమైనా తమిళనాడులో మెజార్టీ ప్రజలు, కొత్త ఓటర్లు, సినీ అభిమానులు, ముఖ్యంగా విజయ్ అభిమానులు కీలక భూమిక పోషిస్తే మాత్రం టివికే గెలుపు పెద్ద కష్టం కాదు.

విజయ్ సభలకు అభిమానులు తండప తండాలుగా వస్తున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

మూడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతం పాండిచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు ఒక ఎత్తు. తమిళనాడు రాష్ట్ర ఎన్నికలు ఒకెత్తులాగా కనిపిస్తున్నాయి. ఆ నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రాదాన్యం ఎక్కువ. కాని తమిళనాడులో జాతీయ పార్టీల ప్రభావం చాలా తక్కువ. ఏదొ ఒక పార్టీ మీద ఆదారపడి కొన్ని సీట్లు అడుక్కొవడం తప్ప, నేరుగా అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ చేసే పరిస్థితి తమిళనాడులో లేదు. అస్సాం, కేరళలో కాంగ్రెస్, బిజేపిలో నేరుగా తలపడుతున్నాయి. బెంగాల్‌లో మాత్రం బిజేపి, తృణమూల్ పోటీ పడుతున్నాయి. అక్కడ కాంగ్రెస్‌కు కూడా పెద్దగా ఆశలు లేవు. గెలుపోటములను ప్రభావితం చేసే శక్తి లేదు. అదే సమయంలో తమిళనాడులోనూ రెండు జాతీయ పార్టీలకు గెలుపోటముల ప్రభావం వాటి వల్ల కనిపించే శక్తిలేదు. అందుకే తమిళనాడు ఎన్నికలు ప్రత్యేకం. కాకపోతే ఈ ఎన్నికలు కూడా జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తాయని చెప్పడంలో సందేహం లేదు. గత నాలుగైదు దశాబ్దాలుగా

నేటిధాత్రి®

నిత్యాన్వేషణ కర్తవ్య నిలయం

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం

తెలుగు వార్త పత్రిక

గురువారం 9-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 11 రూ॥ 6.00

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి® నిత్యాన్వేషణ కర్తవ్య నిలయం

22ND ANNIVERSARY

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

గురువారం 9-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 11 రూ॥ 6.00

భవానీపూర్‌లో మమత నామినేషన్

- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
- 'నా జీవితం ఇక్కడే ప్రారంభమైంది' అని వెల్లడి

కోల్‌కతా, నేటిధాత్రి:
పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా

12 లో

ఎన్నికల సంఘంతో టీఎంసీ సమావేశం

-రసాభాసగా ముగిసిన భేటీ

కోల్‌కతా, నేటిధాత్రి:
బెంగాల్‌లో బుధవారం తృణమూల్ కాంగ్రెస్ బృందం, ఎన్నికల సంఘం మధ్య జరిగిన సమావేశం రసాభాసగా ముగిసింది. కేవలం ఏడు నిమిషాల పాటు మాత్రమే కొనసాగిన ఈ సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ ఓబ్రాయన్

12 లో

బీజేపీ చెప్పుచేతల్లో ఎన్నికల సంఘం

ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత ఎన్నికల సంఘం బీజేపీ కింద పనిచేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు భయరహితంగా, హింసా రహితంగా, బెదిరింపులు లేకుండా జరగాలని కోరుతూ తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి బృందం బుధవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను కలిసింది. అయితే ఈ సమావేశం కేవలం ఏడు నిమిషాలకే ముగియడం, టీఎంసీ నేతలు అవమానించబడ్డామంటూ ఆరోపణలు చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలపై స్పందించిన కేజ్రీవాల్, "ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోంది. బీజేపీ నుంచి వచ్చే ఆదేశాల మేరకే పనిచేస్తోంది. ఇది ఇప్పుడు బహిరంగంగా బయటపడింది. ఇది అత్యంత దురదృష్టకరం" అని ఎక్స్ వేదికగా విమర్శించారు.

వాటాకోసం విమర్శలు

- మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని
- వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
- నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు
- హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా
- మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:
నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

పటిష్టంగా రహదారుల నిర్మాణం

అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

04 లో

క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి
- మూడు దశల్లో రూ. 160 కోట్లతో అభివృద్ధి పనులు

విజయవాడ, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి

12 లో

టీడీపీ సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

- పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం
- కష్టపడ్డ కార్యకర్తలకు సన్మానం

అమరావతి, నేటిధాత్రి:
తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల నిర్వహణలో కొందరు నేతలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన

12 లో

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్.. కొత్తగా రెండు విమానాశ్రయాలు..

వరంగల్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.
ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని

04 లో

వనపర్తిలో హరీశ్‌రావు సభకు అనుమతి రద్దు

హైకోర్టుకు వెళతామన్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనలో అప్రజాస్వామిక విధానాలు

12 లో

కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

- సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, నేటిధాత్రి:
కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

- విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం
- తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అంశంపై విచారణ జరుపుతున్న

12 లో

ఐదు రాష్ట్రాల ఎన్నికల తరువాత ఫోకస్

- ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు
- నితిన్ నబీన్ అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోడీ ఏం

04 లో

ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం!

- అమెరికా-ఇజ్రాయిల్ దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలు
- తాత్కాలిక విరమణ కాదు.. శాశ్వత శాంతికే అడుగులు అవసరం

04 లో

డెస్క్, నేటిధాత్రి:
అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం ప్రపంచాన్ని మళ్లీ అస్థిరత వైపు నెట్టింది.

తెలంగాణ జాగృతిలో చేరిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ భవిష్యత్, చరిత్ర ను మార్చే రోజుగా ఈనెల 25 నిలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆరోజు తాము ఏర్పాటు చేయబోయే పార్టీ ద్వారా ఈ గడ్డకు కొత్త నెత్తురును, కొత్త రాజకీయాలను పరిచయం చేస్తుందన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వెయ్యి మంది ఆయన అనుచరులు తెలంగాణ జాగృతిలో చేరారు. బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత రంజిత్ సహా ఆయన అనుచరులకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము పెట్టబోయే పార్టీ ప్రజల కోసం కొత్త తరహా రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రశ్నించటం, పోరాడటం, పరిష్కరించటం ఇదే తమ పంథా అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేది ఎవరు అంటే ప్రతినోట జాగృతి అనే మాట వస్తోందన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు కదులుతామన్నారు. పప్పన్నం తింటూ..

04 లో

రైతుల హక్కులకు భంగం వాటిల్లితే సహించబోం

- కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా?
- అప్పుడే వెళ్లి రైతులను వేధించాలా?
- హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ

సంగారెడ్డి, నేటిధాత్రి:
హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈరోజు (బుధవారం) అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు నంయమనం పాటించాలని సూచించారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు.
ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది

తెలంగాణ జాగృతిలో చేరిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత

- రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్ర ను మార్చే రోజు ఏప్రిల్ 25
- కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తాం
- రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు
- ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోంది
- దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎంగా మారింది
- రాహుల్ గాంధీ ఫోన్ చేసిన సరే రేవంత్ రెడ్డి నిలబడే మాట్లాడుతున్నాడు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ భవిష్యత్, చరిత్ర ను మార్చే రోజుగా ఈనెల 25 నిలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆరోజు తాము ఏర్పాటు చేయబోయే పార్టీ ద్వారా ఈ గడ్డకు కొత్త నెత్తురును, కొత్త రాజకీయాలను పరిచయం చేస్తుందన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వెయ్యి మంది ఆయన అనుచరులు తెలంగాణ జాగృతిలో చేరారు. బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత రంజిత్ సహా ఆయన అనుచరులకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము పెట్టబోయే పార్టీ ప్రజల కోసం కొత్త తరహా రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రశ్నించటం, పోరాడటం, పరిష్కరించటం ఇదే తమ పంథా అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేది ఎవరు అంటే ప్రతినోట జాగృతి అనే మాట వస్తోందన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు కదులుతామన్నారు. పప్పన్నం తింటూ.. ప్రజల మధ్యలో ఉంటూ వారితోనే కలిసి పనిచేస్తామన్నారు. ప్రజల కోసం పాదయాత్ర చేస్తామని చెప్పారు. సామాన్యుల చేత, సామాన్యుల కొరకు, సామాన్యులే ఉండే రాజకీయం చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయి నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నామని తెలిపారు. ఈనెల 25న పార్టీ ప్రకటన సందర్భంగా తమ ఎజెండాను ప్రజల ముందు ఉంచుతామన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో పోరాదినట్లే రానున్న మూడేళ్ల పాటు ఈ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు.

ఢిల్లీకి ఘోరంగా గులాంగిరి

తెలంగాణ వస్తే స్వయంపాలన వస్తుందనుకుంటే ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేసే నేతలు వచ్చారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్ లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్ రెడ్డి నిలబడే మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. లేదంటే భట్టి విక్రమార్క వెళ్లి రాహుల్ కు ఫిర్యాదు చేస్తే తన సీటుకే ఎసరు వస్తుందని భయపడుతున్నారన్నారు. తన కుర్చీ కాపాడుకోవాలన్న తనతో పాటు సంచులు మోసే వ్యక్తికి సంచులు ఉండాలన్న రాహుల్ గాంధీకి గులాంగిరి చేయాల్సిందేనన్న విధంగా రేవంత్ ప్రవరిస్తున్నాడని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యల గురించి అడిగితే "నో" రాహుల్ జీ అని.. అదే కేరళ ఎన్నికలు, మనీ కావాలంటే మాత్రం "ఎస్" రాహుల్ జీ అంటూ గులాంగిరీ చేస్తున్నారంటూ మండిపడ్డారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎంగా మారిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను, హైడ్రా పేరుతో ప్రతి ఒక్కరిని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా, రుణమాఫీ సగం కూడా చేయకుండా, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. కానీ తెలంగాణలో అన్ని చేశామంటూ పచ్చి అబద్ధాలు చెప్పుకుంటూ ఈ ముఖ్యమంత్రి కేరళకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తుండటం సిగ్గుచేటన్నారు.

మోడీ ఏం చేసిన రేవంత్ గప్ చుప్

అప్పర్ భద్రకు కేంద్రం జాతీయ హోదా ఇస్తే రేవంత్ రెడ్డి సైలెంట్ గా ఉన్నాడని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని చెప్పారు. అయినా సరే ఈ ముఖ్యమంత్రి ఎందుకు మోడీ ని ప్రశ్నించటం లేదని నిలదీశారు. మోడీ ఏం చేసిన సరే రేవంత్ రెడ్డి గప్ చుప్ గా ఉంటున్నారని విమర్శించారు. అటు కాంగ్రెస్ ను, ఇటు బీజేపీని ఇద్దరూ మేనేజ్ చేస్తూ ప్రజలను మాత్రం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఫైరయ్యారు.

గద్వాల్ గడీలో ఉద్యమకారుల జెండా ఎగరాలి

నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రంజిత్ ఎంతో కమిట్ మెంట్ ఉన్న వ్యక్తి అని కవిత అన్నారు. అందుకే ప్రజల కోసం పోరాటం చేసేందుకు జాగృతి పెట్టబోయే పార్టీలోకి ఆయనను ఆహ్వానించామన్నారు. గద్వాల్ జిల్లాలో 70 ఏళ్లుగా గడీల కుటుంబాల కారణంగా ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. గద్వాల్ గడీలో టేకేదార్లు పోయి ఉద్యమకారుల జెండా ఎగరాలన్నారు. అక్కడి చేనేత, సీడ్ పత్తి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జాగృతి తరఫున సింహం గుర్తుతో పోటీ చేస్తే మొదటి విజయాన్ని ఇచ్చింది గద్వాల్ జిల్లానేనని కవిత గుర్తు చేశారు. రంజిత్ తో పాటు ఆయన అనుచరులకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకునే బాధ్యత తనదేనని వారికి హామీ ఇచ్చారు.

కవితక్క కమిట్ అయితే ఎంత కష్టమైనా లెక్కచేయరు

కవితక్క ఒక్కసారి కమిట్ అయింతే ఎంత కష్టమైనా సరే లెక్క చేయరని నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగొళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వాదం వినిపిస్తూ ప్రజల కోసం ఫైట్ చేస్తున్న కవితక్కను బీఆర్ఎస్ నుంచి కుట్ర చేసి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా కవిత గారి కమిట్ మెంట్ చూస్తున్నానని మాట ఇస్తే ఎంత కష్టమైనా సరే అండగా ఉంటారని చెప్పారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లే సత్తా ఆమెకు ఉందన్నారు. తనకు కవితక్క దేవుడు ఇచ్చిన అక్క అని... ఆమె కోసం నిజాయితీగా చిత్తశుద్ధిగా పనిచేస్తానని చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జాగృతి జెండాను ప్రతి గ్రామానికి తీసుకెళ్తామన్నారు.

టీడీపీ సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

- పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం
- కష్టపడ్డ కార్యకర్తలకు సన్మానం

అమరావతి, నేటిధాత్రి:
తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల నిర్వహణలో కొందరు నేతలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో కేడర్ మీటింగ్స్, గ్రీవెన్స్ కార్యక్రమాలను వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలపై లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వంటి నేతల పనితీరుపై ప్రశ్నించారు. "పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలి. ఇకముందు ఇలాగే ఉంటే ఉపేక్షించేది లేదు" అని లోకేశ్ స్పష్టం చేశారు. అదే సమయంలో "మై టీడీపీ యాప్"లో ఉత్తమ పనితీరు కనబరిచిన టాప్-10 కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడం టీడీపీ సిద్ధాంతమని పేర్కొన్నారు.

పశ్చిమాసియాలో కాల్పుల విరమణ

స్వాగతించిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇరాన్-అమెరికాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణను భారత్ స్వాగతించింది. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి కోసం ఉద్రిక్తతలను తగ్గించడంతో పాటు చర్చలు, దౌత్యపరమైన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో, "కాల్పుల విరమణను మేము స్వాగతిస్తున్నాం. ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారితీస్తుందని ఆశిస్తున్నాం. కొనసాగుతున్న సంఘర్షణలకు త్వరగా ముగింపు పలకడానికి ఉద్రిక్తతలను తగ్గించడం, చర్చలు, దౌత్యం చాలా అవసరం" అని పేర్కొంది. ఈ యుద్ధ పరిణామాలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రపంచ ఇంధన సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగిందని తెలిపింది. హోర్ముజ్ జలసంధి నుంచి నిరాటంక నౌకాయాన స్వేచ్ఛ, ప్రపంచ వాణిజ్య ప్రవాహం పునరుద్ధరించాలని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.

కోమాలో ఉన్న భర్త వీర్యం కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన భార్య..!

హైదరాబాద్, నేటిధాత్రి:
కోమాలో ఉన్న భర్త వీర్యం కోసం ఓ భార్య ఢిల్లీ హైకోర్టు ను ఆశ్రయించింది. తన భర్త 2025 మార్చి నెల నుంచి కోమాలో ఉన్నాడని, భవిష్యత్తులో ఆయన ద్వారా తల్లిని అయ్యేందుకు వీర్యం కావాలని, అందుకు తనకు అనుమతి ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. పిటిషనర్ తరపున ఆమె న్యాయవాది అర్జిత్ గౌర్ వాదనలు వినిపించారు. అనంతరం తదుపరి విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీకి చెందిన మహిళ భర్త 2025 మార్చిలో తలకు గాయం కావడంతో కోమాలోకి వెళ్లాడు. అప్పటి నుంచి అతడు వెంటిలేటర్ సపోర్టుపై ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా ఆయన భార్య ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. భవిష్యత్తులో తన భర్త ద్వారా తాను తల్లిని కావడం కోసం కోమాలో ఉన్న తన భర్త వీర్యాన్ని సేకరించి, నిలువచేసుకునే అవకాశం ఇవ్వాలని ఆ పిటిషన్‌లో కోరింది. పిటిషనర్ తరఫున అర్జిత్ గౌర్ అనే న్యాయవాది వాదనలు వినిపించారు.

తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్.. కొత్తగా రెండు విమానాశ్రయాలు..

వరంగల్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.
ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు.
రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు.
ఇదే విషయంపై మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

ఏసీబీ వలలో మరో ఇద్దరు పోలీసు అధికారులు..

లంచం తీసుకుంటూ పట్టివేత

హైదరాబాద్, నేటిధాత్రి:
అవినీతి నిరోధక శాఖ అధికారులు మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు చిక్కారు. ఉదయం మహబూబాబాద్ మండలం గూడురు గ్రామంలో ఎంఈవో, న్కాల్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ పట్టుబడగా తాజాగా శంషాబాద్ పరిధిలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ ఏసీబీ వలకు చిక్కారు. శంషాబాద్ పరిధిలోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసులో అరెస్టు చేయకుండా కేసు నుంచి తప్పించడానికి లంచం తీసుకున్న ఇద్దరు పోలీసు అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రాజీవ్ గాంధీ విమానశ్రయం పోలీసు అవుట్ పోస్టులో సీఐగా పనిచేస్తున్న యూ.కె సిద్దేశ్వర్,

ఎస్సై సంపతి కనకయ్య రూ. 2 లక్షలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఓ కేసులో చార్జిషీట్, అరెస్టు చేయకుండా చూడాలని బాధితుడు కోరగా వారు రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఇందులో మొదటి విడతగా రూ.2 లక్షలు ఒప్పందం జరిగి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

ఐదు రాష్ట్రాల ఎన్నికల తరువాత ఫోకస్

- ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు
- నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

'ఇదో గొప్ప సుదినం' అంటూ ట్రంప్ పోస్ట్

వాషింగ్టన్, నేటిధాత్రి:
ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో వరుస పోస్టులు చేశారు. 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం. ఇరాన్ కూడా ఇదే కోరుకుంటోంది' అని ఆయన పేర్కొన్నారు. తాజా యుద్ధంలో ఇరాన్ తీవ్ర నష్టాన్ని చవిచూసిందని, ఇప్పుడు పునర్నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశముందని చెప్పారు.
హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల రాకపోకలు పెరుగుతాయని, దీనికి అమెరికా సహకరిస్తుందని ట్రంప్ అన్నారు. 'చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతోంది. పశ్చిమాసియాలో స్వర్ణయుగం ప్రారంభమవుతుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ట్రంప్ తన విజయంగా ప్రస్తావించారు. ఇదిలావుంటే, ఇరాన్‌తో కాల్పుల



విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు పరస్పర సార్వభౌమత్వాన్ని గౌరవించాలని సూచించింది. సమస్యను దౌత్య మార్గంలోనే పరిష్కరించుకోవచ్చని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు.

ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం!

- అమెరికా-ఇజ్రాయిల్ దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలు
- తాత్కాలిక విరమణ కాదు.. శాశ్వత శాంతికే అడుగులు అవసరం

డెస్క్, నేటిధాత్రి:
అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం ప్రపంచాన్ని మళ్లీ అస్థిరత వైపు నెట్టింది. ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడులతో సాధించిందేమిటి? అనే ప్రశ్న ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తోంది. ఇరాన్‌ను బలహీనపరచాలని చూసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ తాత్కాలిక సైనిక లాభాల కోసం ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే బలి పీఠంపై పెట్టారని చెప్పక తప్పదు.
ఈ యుద్ధంతో ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. చమురు, వాయువు సరఫరాలో అంతరాయం ఏర్పడి ధరలు అమాంతం పెరిగాయి. విమాన సర్వీసులు రద్దయ్యాయి. అంతర్జాతీయ ప్రయాణ ఖర్చులు ఆకాశాన్నంటాయి. సాధారణ ప్రజల నుంచి ప్రభుత్వాల దాకా అందరూ ఈ యుద్ధ ప్రభావాన్ని అనుభవించారు.
ఇరాన్‌పై దాడులతో అమెరికా, ఇజ్రాయిల్ సాధించింది శూన్యమే. ఇరాన్‌ను పూర్తిగా బలహీనపరచాలన్న లక్ష్యం ఫలించలేదు. పైగా హోర్ముజ్ జలసంధిపై ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ వాణిజ్యం, ముఖ్యంగా చమురు రవాణా వ్యవస్థలో గందరగోళం నెలకొంది. దీని ప్రభావం వెంటనే ప్రపంచ మార్కెట్లపై పడింది. చమురు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ముఖ్యంగా మూడో ప్రపంచ దేశాలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోంది. వ్యవసాయం, రవాణా, పారిశ్రామిక రంగాలు అదనపు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. చమురు

కొరతతో ఎరువుల ఉత్పత్తి దెబ్బతినే అవకాశం ఉంది. దాని ప్రభావం ఆహార ఉత్పత్తులపై పడుతుంది. ఇది చివరికి పేద దేశాల్లో మరింత కష్టసాధ్య పరిస్థితులకు దారి తీస్తుంది. ఒక ప్రాంతీయ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా జీవన వ్యయ సంక్షోభంగా ఎలా మారుతుందో ఈ పరిణామాలు స్పష్టంగా చూపిస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో కీలక భాగం రవాణా అవుతోంది. ఆ మార్గంలో ఉద్రిక్తతలు పెరగడం అంటే కేవలం ఒక ప్రాంత సమస్య కాదు --- అది ప్రపంచ వాణిజ్య రక్తనాళాలపై ఒత్తిడి.
అందుకే అక్కడి యుద్ధ పరిస్థితి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలానికి గురిచేసింది. డాలర్ ఆధిపత్యం, చమురు వాణిజ్యం, మధ్యప్రాచ్య రాజకీయాల మధ్య ఉన్న సంబంధం మరోసారి బహిర్గతమైంది. చమురు వనరులపై నియంత్రణ, రాజకీయ ప్రభావం, సైనిక ఆధిపత్యం కోసం జరుగుతున్న పోరాటాలే ఇలాంటి ఘర్షణలకు మూలకారణమని ఈ పరిణామాలు మళ్లీ రుజువు చేస్తున్నాయి. ఇప్పుడు ట్రంప్ రెండు వారాల కాల్పుల విరమణ ప్రకటించడం ఆలస్యమైన అంగీకారంలా కనిపిస్తోంది. అయితే తాత్కాలిక విరమణతో సరిపోదు. ఈ యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు అమెరికా ముందడుగు వేయాలి. ఇరాన్‌తో పాటు నష్టపోయిన ప్రాంతాల పునర్నిర్మాణానికి బాధ్యత వహించాలి.
ప్రపంచం మళ్లీ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి యుద్ధం ఎప్పుడూ కేవలం సరిహద్దుల మధ్యనే జరగదు; దాని ప్రభావం మార్కెట్లలో, ప్రజల ఇళ్లలో, ఇంధన బంకుల్లో, రైతు పొలాల్లో, కార్మికుడి జీతంలో కనిపిస్తుంది. అందుకే ఈ యుద్ధోన్మాదానికి ముగింపు శాశ్వత శాంతి ద్వారానే రావాలి.

ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

- 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్
- హోర్ముజ్‌పై టోల్ విధింపును సమర్థించుకున్న ఇరాన్

వాషింగ్టన్, నేటిధాత్రి:
గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ ఒప్పందంపై తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్లో వరుస పోస్టులు చేశారు. 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా సీజ్‌ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయిల్ కూడా మద్దతు తెలిపింది. అయితే లెబనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఇదిలావుంటే, కాల్పుల విరమణ ఒప్పందం జరిగినా హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన నియంత్రణను కొనసాగిస్తోంది. అక్కడుగా వెళ్లే నౌకల నుంచి టోల్ ఫీజులు వసూలు చేస్తూ, ఆ ఆదాయాన్ని పునర్నిర్మాణానికి వినియోగిస్తామని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే ఈ గడువును పొడిగించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సీజ్‌ఫైర్ వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని అంతర్జాతీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. టెహ్రాన్‌ను

చర్చల బాట పట్టించడంలో చైనా పాత్ర ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా, 'అవుననే అనుకుంటున్నా.. నేను కూడా విన్నాను' అని ట్రంప్ సమాధానమిచ్చారు. ఈ ఏడాది మేలో ట్రంప్ చైనా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, ఆ సమయానికి ముందే యుద్ధం ముగియాలని బీజింగ్ భావిస్తున్నట్టు సమాచారం. పాకిస్థాన్, టర్కీ, ఈజిప్ట్ వంటి దేశాల ద్వారా చైనా ఇరాన్‌ను శాంతి చర్చల వైపు నడిపించిందని వార్తలు వస్తున్నాయి. చైనాకు ఇరాన్ ప్రధాన చమురు సరఫరాదారు కావడంతో, హోర్ముజ్‌లో ఉద్రిక్తతలు కొనసాగడం బీజింగ్‌కు కూడా ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో చైనా నిశ్శబ్ద దౌత్యాన్ని వినియోగించినట్లు భావిస్తున్నారు.

ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

భారత పౌరులకు కేంద్రం అడ్వైజరీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇరాన్‌లో ఉన్న భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం మరోసారి కీలక హెచ్చరిక జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వీలైనంత త్వరగా ఆ దేశం విడిచి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఇరాన్ లోని భారత రాయబార కార్యాలయం బుధవారం ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేసింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపానికీ వెళ్లవద్దని స్పష్టం చేసింది.
అలాగే అత్యవసర పరిస్థితుల కోసం పలు హెల్ప్‌లైన్ నంబర్లు కూడా షేర్ చేసింది. అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఈ సూచనలు రావడం గమనార్హం. ఇప్పటికే కేంద్ర విదేశాంగశాఖ కూడా ప్రత్యేక అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు

మానుకోవాలని, ఇళ్లల్లోనే ఉండాలని, విద్యుత్ కేంద్రాలు, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉండాలని భారతీయులను కోరింది. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగినందున, స్వదేశానికి రావాలనుకునే భారతీయులకు ఇది ఒక అవకాశంగా భావిస్తున్నారు. భారతీయులు తప్పనిసరిగా ఎంబసీ సూచించిన మార్గాల్లోనే దేశం విడిచి వెళ్లాలని, అనధికారిక మార్గాలు ఉపయోగించ చవద్దని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి:టిపిటిఎఫ్.

కోదాడ, నేటిధాత్రి: ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డిఏ లు, హెల్త్ కార్డులు పిఆర్ సి, సిపిఎస్ రద్దు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాపర్తి రామ నరసయ్య, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.బిక్షం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కోదాడ పట్టణం ఎమ్మెస్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టిపిటిఎఫ్ ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి నాణ్యమైన విద్య అందించడానికి బాధ్యతలు కోసం నిలబడతామని విద్య, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం నిరంతరం టిపిటిఎఫ్ ముందుండి పోరాడుతుందని తెలిపారు. ఇటీవల మార్చి 31, 2026న ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ పొందిన టిపిటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు పోతురాజు సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్ బోటనీ వాయిల సింగారం, పోతురాజు నరసయ్య స్కూల్ అసిస్టెంట్ హిందీ, పేరం ముత్తయ్య గెజిటెడ్ హెడ్మాస్టర్ లను శాలువా మెమెంటో పూలమాల అంకరణతో ఘనంగా సన్మానించడం జరిగింది. టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ సభ్యులు ముత్తవరపు రామారావు, డి ఎన్ స్వామి, పొనుగోటి కోటయ్య, టి పి టి ఎఫ్ డివిజన్ సంఘం బాధ్యులు కొల్లు శ్రీనివాసరావు, ఏ. హనుమంతరావు, కైలాస వెంకటేశ్వర్లు, సుధాకర్, రాజమహేంద్ర, కృష్ణయ్య పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

▶▶జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా జిల్లాలో నేర నియంత్రణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన భద్రత అందించడమే లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల మానిటరింగ్ ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు

గీసుగొండ, నేటిధాత్రి: ప్రభుత్వ నిషేధిత అక్రమ గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు గీసుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఏలుకుర్తి గ్రామానికి చెందిన పొడలా మణెమ్మ తన ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు దాడి నిర్వహించి ఆమెను అదుపులోకి తీసుకున్నాము. ఆమె ఇంట్లో తనిఖీలు చేయగా సుమారు 4 లీటర్ల గుడుంబా లభ్యం అయ్యింది. కాగా నాటుసారాను స్వాధీనం చేసుకొని నిందితురాలిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబాను సేవించడం వలన ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పోలీసులు హెచ్చరించారు. గుడుంబా తయారీ లేదా విక్రయం చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ డి. విశ్వేశ్వర్ స్పష్టం చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరిస్తాం.

▶▶మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, వైస్ చైర్మన్ సరిత

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను, పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మునిసిపాలిటీ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి ,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత లు అన్నారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో నూతన చైర్మన్, వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన

రెండు రోజులకే పేదలకు సంబంధించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సమస్యల వలయంలో ఉన్నాయని తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఇండ్ల ప్రాంతాన్ని కూటమి కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం చైర్ పర్సన్ సంధ్యారాణి, వైస్ చైర్మన్ సరిత లు మాట్లాడారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రవీంద్రఖని రైల్వే స్టేషన్ సమీపంలో గత ప్రభుత్వ హయాంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి అర్హులైన పేదలకు సుమారు 230 ఇండ్లను కేటాయించారని అన్నారు. అట్టి డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రాంతంలో సమస్యలు నెలకొని ఉన్నాయని తెలియడంతో బిఆర్ఎస్ సీపీఐ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులతో కలిసి సందర్శించామని తెలిపారు. ఇండ్ల సమీపంలో చుట్టూ పిచ్చి మొక్కలు ఉండగా,విద్యుత్ తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించి సత్వరమే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇంటి డోర్లు, కిటికీలు, డ్రైనేజీ, పూర్తిగా అధ్వానంగా ఉండడంతో ఇండ్లలోకి ఎవరు రావడంలేదని స్థానికంగా ఉంటున్న కొందరు తెలిపారని, ఇట్టి విషయాన్ని స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి కి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలను తెలియపరుస్తామని, సమస్యను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతామని,వెంటనే వాటన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియచేశారు. వారం రోజులలో ఇండ్ల చుట్టూ నెలకొని ఉన్న పిచ్చి మొక్కలను క్లీన్ చేయిస్తామని, మంచినీటిని సైతం అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజా రమేష్,పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు కౌడగొని సాంబయ్య , జుంజుపల్లి శశి కుమార్, మద్దెల శంకర్, ముని, వెనంక శ్రీనివాస్, బొమ్మ భూమయ్య గౌడ్, జక్కనబోయిన మంజుల, కొప్పి రాజశేఖర్, ఆర్నె సంధ్య, గండమాల కృపానందం, రంగ లక్ష్మీ, బబ్బెర స్వర్ణలత, సీనియర్ నాయకులు రామిడి కుమార్,మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, జిలకర మహేష్, అనిల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పూరి

వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి తదితరులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మె

భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరవేదిక సమ్మెలో ఆర్టిజన్ అన్ మ్యాన్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సమ్మెకు కార్మికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సతీష్ రెడ్డి, కో-చైర్మన్ శ్రీధర్ గౌడ్, హనుమకొండ సర్కిల్ చైర్మన్ కోరుకోప్పుల రాంబాబు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ సలీమ్, కన్వీనర్ యాళ్ల సురేందర్ రెడ్డి, ఉబ్బని వెంకటస్వామి, నాగుల తిరుపతి రెడ్డి, కన్వీనర్లు మోత్కూరి కోటి, తిప్పరపు రాజు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ఈ నిరవేదిక సమ్మెకు 1104 యూనియన్ జనరల్ సెక్రటరీ పూర్తి మద్దతు ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని ప్రభుత్వం మేనేజ్మెంట్‌ను డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా, 327, 1104, సిఐటియు సిఐటీయు టీఆర్ కేవీఎస్ సహా మొత్తం 10 సంఘాలు ఈ సమ్మెకు మద్దతు తెలిపారు 1104 సంఘం తరఫున కూడా సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. మొదటి రోజు సమ్మె విజయవంతం కావడంతో కార్మికులు ఉత్సాహంగా స్పందిస్తూ, తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

శ్రీ చైతన్య స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మందమర్రి, నేటిధాత్రి: 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ గౌన్లు, క్యాప్స్ ధరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 5వ తరగతి పూర్తి చేసి ఉన్నత తరగతుల వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులకు ఇది ఒక మధురమైన మైలురాయి అని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత క్రమశిక్షణతో చదువులో రాణించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు ప్రదర్శించి అందరినీ అలరించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు, జ్ఞాపికలు అందజేశారు. పిల్లల ఆనందం, తల్లిదండ్రుల గర్వభావం, ఉపాధ్యాయుల ఆశీర్వాదాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బదిలీ అయిన కార్యదర్శినీ ఘనంగా సన్మానించిన సర్పంచి పాలక వర్గం.

చిట్యాల, నేటిధాత్రి: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్ర గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన రవికుమార్ ని గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య పాలకవర్గం బుధవారం రోజున శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కార్యక్రమములో ఉప సర్పంచ్ బుర్రా వెంకటేష్ , వార్డు సభ్యులు జెట్టి మౌనిక కుమార్ , జెట్టి కుమార్ , పుల్ల నిర్మల , తౌటం నవీన్ , మహ్మద్ సలీమ , చెర్ల చందు , అల్లం అనూష , కోడెల శ్రీలత , మైధం శ్రావ్య,వేల్పుల లక్ష్మి, శనిగరపు మొగిలి మరియు పంచాయతీ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సన్నవడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

▶▶బోనస్ పడక ఇబ్బందులు పడుతున్నారు రైతులు.... ▶▶జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలి.... ▶▶సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి....

భూపాలపల్లి, నేటిధాత్రి: జిల్లాలో రైతులకు చెల్లించవలసిన 6.56 కోట్ల సన్న వడ్లకు బోనస్ వెంటనే చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురుజ పెల్లి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో జిల్లాలో రైతులకు సన్న వడ్ల బోనస్ చెల్లించాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ధర్నా నిర్వహించారని,అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో మహాదేవపూర్, కాటారం, పలిమల, మహా ముత్తారం, మల్హార్ మండలాలకు సంబంధించిన రైతులకు తమ బ్యాంకుల్లో రైతులకు సన్నవడ్ల బోనస్ చెల్లించడం లేదని రైతులు నిరసన తెలపడం జరిగిందని, వెంటనే జిల్లా కలెక్టర్ యంత్రాంగం పరిశీలించి వెంటనే బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసి సన్న వడ్లకు బోనస్ చెల్లించాలని ఆయన కోరారు. జిల్లాలో 2700 మంది రైతులు సుమారు మూడు నెలలు తిరిగిన సమస్య పరిష్కారం కాలేదని, ఎక్కడ అయితే బ్యాంకులో అంతరాయం ఉందొ ముందు దాన్ని వెంటనే బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సుధాకర్ రెడ్డి కోరారు. రైతుల పక్షాన అండగా ఉంటామని, లేదంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా సమితి నాయకులు క్యాథరాజు సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రత్నాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు ఒద్దుల రత్నాకర్ రెడ్డి తల్లి ఒద్దుల సరోజన మృతిచెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి నివాసానికి చేరుకొని సరోజన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో వారి వెంట గ్రామస్తులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

కెసిఆర్ క్రికెట్ టోల్ ఫ్రీ ప్రారంభం జిల్లా అధ్యక్షులు తోటఆగయ్య....

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఈనెల .10.వ .తారీకు నుండి ప్రారంభోత్సవం జరుగుతుంది కావున జిల్లా నలుమూలల నుండి గ్రామీణ యువ క్రీడాకారులు అందరు పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోటఆగయ్య మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించి .25. సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా . మన.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. పేరుతో. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల స్థానిక శాసనసభ్యులు కేటి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించ.బోతున్న కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని. తెలియజేస్తూ .గ్రామీణలో ముఖ్యంగా యువతను ప్రోత్సహిస్తూ క్రీడలో మరింతంగాఉత్సాహంగా రాణిస్తూ. ముందుకు ఎదగాలనిఉద్దేశంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని. ఇందులో పాల్గొంటున్న క్రికెట్ జట్లకు. చుట్టుపక్కల 12 మండల గ్రామాల యువకులు రెండు మున్సిపాలిటీల యువకులు. పాల్గొంటారని. ముందుగా 32 జట్లు పాల్గొంటారని. తర్వాత.16. తరువాత. 8 జట్లు. తర్వాత సూపర్ సిక్స్. తర్వాత రన్నర్. విజేతలుగా. పోటీల్లో పాల్గొంటారని. తదుపరి జరిగే ఆఖరి తుది పోరులో విజేతగా నిలిచిన జట్టుకు. 50.వేల నగదు పురస్కారం. రన్నర్ ఆఫ్. జట్టుకు. 25. వేల రూపాయలు. ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ టోర్నీలో పాల్గొనే జట్టులకు ప్రత్యేకంగా క్రీడ వస్తువుల పాటు. డ్రెస్సులు. శివుడు తదితర క్రీడా వస్తువులు. క్రీడాకారులకు అందజేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. దీ-నా. పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య. తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు రాజన్న. తంగళ్ళపల్లి ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. పడిగలరాజు. జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్లమధు. అంకారపురవి. పాక్స్. చైర్మన్ బండి దేవదాస్. వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి. గోపాల్ రావు. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి....

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలియ చేస్తూ. అలాగే. తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని ఈనెల 19 నిర్వహిస్తున్న. శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి డాక్టర్ .భానుచందర్ ఆధ్వర్యంలో. అలాగే ఆపిల్ డెంటల్ హాస్పిటల్ వైద్యులు డి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల. 19. తారీకు.న తంగళ్ళపల్లిమండల కేంద్రంలో. ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని. తెలియజేస్తూ ఇట్టి వైద్య శిబిరానికి. N5T G. సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ.బడుతుందని. తెలియజేస్తూ నిర్వాహకులు. మాజీ .జెడ్పిటిసి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడిఅంతయ్య మాట్లాడుతూ తంగళ్ళపల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ తంగళ్ళపల్లి మార్కండేయ దేవస్థానం నిర్వహించబడే ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటికి సంబంధించి మరియు డెంటల్ వైద్య బృందంల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేసుకోవాలని తెలియజేస్తూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ. ఈనెల .19.న .నిర్వహించి ఉన్న ఉచిత వైద్య శిబిరానికి సంబంధించి పోస్టరును ఘనంగా ఆవిష్కరించారు. ఎట్టి కార్యక్రమంలో రంగు అంజయ్య. రెడ్డి ఐలయ్య. రంగు రాములు. గడ్డమీది అంతయ్య. కొంగరిమల్లేశం. జంగాపల్లిదేవయ్య. పెడతపల్లిమల్లేశం. N.5TG. టెక్నాలజీ సమస్త మేనేజింగ్ డైరెక్టర్ .ఆఫీజ్.బోర్డుఆఫ్ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ డేయిరీ పాల కేంద్రం ఆధ్వర్యంలో పుస్తె మట్టలపంపిణీ....

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో నూతన వధువుకు. కరీంనగర్ డేయిరీ పాల యజమాన్యం ఆధ్వర్యంలో పుస్తె మట్టలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేరెళ్ల రూట్ సూపర్వైజర్ ఉమ్మారెడ్డి భానుచందర్.రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్. డే యి రీ. ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాల కొనసాగు.తున్నయని అందులో భాగంగా కళ్యాణ.మస్తు. పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆడబిడ్డల వివాహాలకు సహాయం అందిస్తున్నామని తెలుపుతూ ఇట్టి కార్యక్రమంలో భాగంగా. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం.అంకి రెడ్డిపల్లి. గ్రామంలోని పల్లె లక్ష్మారెడ్డి.కలల.కూతురు రజిత వివాహానికి. కరీంనగర్ పాలకేంద్రం యజమాన్యం తరపున.పుస్తె మట్టెలు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. అంకిరెడ్డి పల్లె పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు సింగిరెడ్డి మాధవరెడ్డి. డైరెక్టర్లు రాగుల రాజిరెడ్డి. ఏలేటి విజయ్ రెడ్డి. తౌశీటిరాజయ్య. పల్లె లక్ష్మారెడ్డి. గొట్టిపర్తిరాజు. సుంకపాక.దేవయ్య. పోచంపల్లి రంగయ్య. భీమరి రాములు. సెక్రెటరీ ఐ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

మెటర్నల్ సేఫ్టీ తల్లి శిశువు ఆరోగ్యానికి పునాది ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, నేటిధాత్రి: బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ వీక్ మదర్ హుడ్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మహిళలు గర్భధారణ సమయంలో ప్రసవానంతర కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమన్నారు.మాటర్నల్ సేఫ్టీ అనేది తల్లి శిశువు ఆరోగ్యానికి పునాది అని తెలిపారు.గర్భిణీ స్త్రీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం,పోషకాహారం తీసుకోవడం,వైద్యుల సూచనలు పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన ప్రసవం సాధ్యమవుతుందని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి మహిళ వినియోగించుకోవాలని,ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సూచనలను గౌరవించాలని కోరారు.గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అందుబాటులో ఉన్న ఆరోగ్య సదుపాయాలను ఉపయోగించుకుని సురక్షిత మాతృత్వాన్ని సాధించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు,సిటీ స్కాన్ ఏర్పాటు చేశామని, ఎమ్.ఆర్.ఐ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.అనంతరం కలెక్టర్ తో కలిసి ఆసుపత్రిలో ప్రతి వార్డు సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు సౌకర్యాలు కల్పించాలని,ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూపరెండెంట్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ డి.ఎం.ఎచ్.ఓ డా. మధుసూదన్ ఆసుపత్రి సూపరెండెంట్ డా.రాజేంద్ర ప్రసాద్ వైద్య అధికారులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ పోటీలకు శంకర్ పల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

శంకర్‌పల్లి, నేటిధాత్రి:

హైదరాబాద్‌లోని హయత్ నగర్ మండల పరిషత్ ఆవరణలో రంగారెడ్డి జిల్లా స్థాయి సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ ఐక్యరాజ్యసమితి సమావేశంలో శంకర్ పల్లి మండల మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ చాటింది.ఈ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి. నందిని తన అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు వరసింధూర పర్యవేక్షణలో నందిని ఈ ఘనత సాధించింది.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది నందినిని అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తికి 5 సం,లు జైలు శిక్ష జరిమానా రూ 5500

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలంలో చెల్పూరు గ్రామంలో ఒక వ్యక్తిని చంపాలనే ఉద్దేశంతో నిందితుడు మూకుడులో మసులుతున్న వేడి నూనె పోసి చంపే ప్రయత్నం చేయగా ఫిర్యాది తప్పించుకొని పారిపోయినాడు. ఇట్టి కేసులో నిందితునిపై నేరం రుజువైనందున భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఏ.నాగరాజు నిందితునికి 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష 5500/రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినారు కేసు యొక్క వివరములు గణపురం మండలం, చెల్పూరు గ్రామంలో స్థానిక వినాయక వైన్స్ పక్కన చెల్పూరు గ్రామస్తుడైన బమ్మ బిక్షపతి తండ్రి మల్లయ్య, వయసు 50 సంవత్సరాలు, కులం.ముదిరాజు అను అతను బజ్జీల కొట్టు నడుపుకుంటూ జీవిస్తూ ఉంటాడు. అక్కడికి తేదీ జనవరి 07 2022 అదే గ్రామస్తుడు తాళ్ల పెల్లి రాజు తండ్రి శ్రీనివాస్ అను వ్యక్తి బాగా త్రాగి వచ్చి ఫిర్యాదిని చాప ముక్కలు ఇవ్వమని అడగగా డబ్బులు ఇస్తే నే ఇస్తానని అనగా నేరస్థుడు నన్నే డబ్బులు అడుగుతావని నీ అంతు చూస్తానని తిడుతూ చంపాలనే ఉద్దేశంతో మూకుడులో మసులుతున్న నూనెను ఫిర్యాదు పై పోయాగా ఆయన కాళ్ళ మీద పడి గాయాలు అయినవి చంపుతాను అని వెంట పడగా ఫిర్యాధి అక్కడి నుండి పారిపోయినాడు. అదే రోజు ఫిర్యాదు దారుడు ములుగు గణపురం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా నిందితునిపై అప్పటి ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కోర్టు విచారణ సమయంలో బి అశోక్ ఎస్ ఐ గణపురం సీఐ కరుణాకర్ రావు డి.ఎస్.పి సంపత్ రావు విట్నెస్ లను హాజరు పరచగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండి రఫీక్ తన వాదనలు వినిపించగా కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా నిందితుని పై నేరం రుజువు అయినందున న్యాయమూర్తి పై శిక్షను ఖరారు చేశారు నిందితునికి శిక్షపడేలా పనిచేసిన అధికారులను భూపాలపల్లి ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించినారు.

కొండపర్తి గ్రామంలో పెయింటర్స్ సంఘం వినూత్న కార్యక్రమం

అలోచింపజేస్తున్న మన గ్రామంలోని ఉపాధి అవకాశా లు మన ఊరు యువతకే" అనే నినాదం

ఐనవోలు, నేటిధాత్రి: అయినవోలు మండలం కొండపర్తి గ్రామంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పెయింటర్స్ వర్కర్స్ సంఘం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. నేతాజీ పెయింటర్స్ వర్కర్స్ సంఘం అధ్యక్షులు మరియు గ్రామ 10వ వార్డు సభ్యులు కట్కూరి రాజు అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంఘం నియమ నిబంధనల వాల్ పోస్టర్‌ను ఘనంగా విడుదల చేశారు.ఈ పోస్టర్‌ను గ్రామ సర్పంచ్ కంజర్ల అశోక్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నిర్మాణ పనుల్లో పెయింటింగ్ సేవలను సౌకర్యవంతమైన ధరలకు అందించే విధంగా సంఘం పనిచేయాలని సూచించారు. స్థానికంగా నైపుణ్యాన్ని పెంపొందించి, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని అభినందించారు.మన గ్రామంలోని ఉపాధి అవకాశా లు మన ఊరు యువతకే" అనే నినాదంతో ముందుకు వచ్చిన ఈ ఆలోచన గ్రామంలో మంచి స్పందన పొందుతోంది. ఈ కార్యక్రమం ద్వారా స్థానికంగా పనిచేసే కార్మికులకు గుర్తింపు రావడంతో పాటు, బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే ఉపాధి దొరకనుంది.గ్రామ అభివృద్ధి దిశగా యువతను ప్రోత్సహిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో పెయింటర్స్ సంఘం సభ్యులు మాదాసి కిరణ్, తమ్మడపల్లి రాజుకుమార్, గుగ్గిళ్ల రామ్ లక్ష్మణ్, కట్కూరి ప్రసాద్, మాదాసు భరత్, కట్కూరి అనిల్, ఎం.డి. పాషా, చోటు, శ్యాంసుందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 17, 18 న జరుగు దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి.

బెల్లంపల్లి, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షతన రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ దళిత బంధు స్థానంలో దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పేరున 12 లక్షల రూపాయ లు ఇస్తామని దళితులను దగా చేసిందని దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నుండి దళితుల పైన విపరీతంగా దాడులు అత్యాచారాలు పెరిగాయని బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. రాజ్యాంగబద్ధమైన సంస్థలను తన గుప్పిట్లోకి తెచ్చుకుని, ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తోంది. రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తూ, పరోక్షంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కింది మతోన్మాద రాజకీయాలతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తోంది. మనువాద భావజాలాన్ని రుద్దడం ద్వారా సమాజాన్ని విడగొట్టే కుట్రలు చేస్తోంది. కార్పొరేట్ సేవలో కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే బిజెపి పనిచేస్తోంది. ధరల పెరుగుదల, నిరుద్యోగంతో సామాన్యుడు అల్లాడుతుంటే, సంపద అంతా కొద్దిమంది చేతుల్లోకి వెళ్లేలా చేస్తూ సామాజిక అసమానతలను పెంచుతోంది. తక్షణమే కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలి.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపి, రిజర్వేషన్లను పటిష్టంగా అమలు చేయాలి.ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి.సామాజిక న్యాయం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మా పోరాటం కొనసాగుతుంది. అన్ని సామాజిక శక్తులు ఏకమై ఈ నియంతృత్వ పోరాటాన్ని తిప్పికొట్టాలని పిలుపునిస్తున్నాము. డి హెచ్ పీ ఎస్ రాష్ట్ర మహా సభలు ఏప్రిల్ 17 ,18 వరంగల్లో జరగనున్నాయి. ఈ మహాసభల్లో దళితుల అభివృద్ధి దళితులపై జరుగుతున్న దాడులు అసమాన తలపై సమగ్రమైన చర్చ జరిపి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ఈ మహాసభల్లో ప్రజా పోరాటాలకు సన్నద్ధమవుతామని ప్రజలకు పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి, బొంతల లక్ష్మీనారాయణ మండల కార్యదర్శి, చిప్ప నరసయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్, గుండా చంద్ర మాణిక్యం, రత్నం రాజం, మేకల రాజేశం, కొంకుల రాజేష్ ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు, గోమాస గంగారం డి హెచ్ పి ఎస్ జిల్లా సమితి సభ్యులు, బొల్లం సోనీ ఎన్ ఎఫ్ ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు, నాయకులు గుండా శంకర్ గుండా ప్రశాంత్ ప్రదీప్ రాజేందర్ కిరణ్ లాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత నుంచి రక్షణజాగ్రత్తలు పాటించాలి

నర్సంపేట సీఐ శ్రీనివాస్ సిబ్బందికి సూచనలు

పోలీస్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లు, క్యాప్స్,టవల్స్ పంపిణీ

నర్సంపేట, నేటిధాత్రి: విధి నిర్వహణలో వేసవికాలంలో ఎండ తీవ్రతకు జాగ్రత్త తీసుకోవాలని నర్సంపేట టౌన్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బందికి సూచించారు.నర్సంపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవిలో బయట పెట్రోలింగ్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లు, క్యాప్స్, టవల్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా పెట్రోలింగ్ చేసే సమయంలో ఎండ తీవ్రత వల్ల అస్వస్థతకు గురికాకుండా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వేసవిలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ సీఐకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు గూడా అరుణ్ కుమార్, రవికుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోర్నపల్లి కిష్టంపేట చలివాగులో అక్రమ వసూలు

అక్రమ టోల్ టాక్స్ రద్దు చేయాలి....

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ

భూపాలపల్లి, నేటిధాత్రి:

మండలంలోని బోర్నపల్లి-కిష్టంపేట గ్రామాల మధ్యలో ఉన్న చలివాగుపై కొంతమంది అక్రమార్కులు టోల్ టాక్స్ పేరిట అక్రమ వసూల్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది చలివాగులో రోడ్ నిర్మాణం చేసి అట్టి రోడ్డు పై నుండి ప్రయాణం చేసే వాహనానికి ఒక రేటు వారే నిర్ణయించుకుని, టోల్ టాక్స్ పేరిట డబ్బులు వసూల్ చేస్తున్నారని, ఇదేంటని అడిగిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని,ఇంత దందా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ టోల్ టాక్స్ వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

స్థానిక ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు

మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో

సిరిసిల్ల, నేటిధాత్రి: ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సిరిసిల్ల డిఎస్పీ. సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బీసీ పవర్ జిల్లా గౌరవ సలహాదారుడిగా రంజిత్ కుమార్

నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట పట్టణానికి చెందిన సామాజిక సేవాభావం కలిగిన నాయకుడు శ్రీ రాసమల్ల రంజిత్ కుమార్ (ఆర్‌కే)ను బీసీ పవర్ సంస్థ జిల్లా గౌరవ సలహాదారుడిగా నియమించారు.ఈ సందర్భంగా బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్ మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల స్థితిగతులను అధ్యయనం చేస్తూ, అన్ని కులాల భాగస్వామ్యంతో బీసీల హక్కుల సాధన కోసం సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీల ప్రధాన సమస్యల పరిష్కారం, వారి జీవనోపాధి మెరుగుదల దిశగా బీసీ పవర్ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.అలాగే అన్ని కులాల ప్రజలు తమ విలువైన సమయాన్ని కేటాయించి బీసీ పవర్ సంస్థకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఆబోతు రాజు యాదవ్ సూచన మేరకు రాసమల్ల రంజిత్ కుమార్ ను జిల్లా ముఖ్య సలహాదారుడిగా నియమించినట్లు తెలిపారు.

ఉప సర్పంచ్ ఉప్పలయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

గణపురం, నేటిధాత్రి: అప్పయ్యపల్లి ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో ఇటీవలే స్వర్గస్తులైన దొంతుల ఉప్పలయ్య కుమారుడు కోడలు ఆయన దొంతుల రవి సమ్మక్క లకు అప్పయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబాన్ని ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బోలెడ్ల ప్రభాకర్ రెడ్డి యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమల రాజయ్య, కందికొండ అనిల్ ,నేతగాని రాజేష్ గ్రామ నాయకులు పాల్గొన్నారు

బిక్షటాన చేసిన ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు.

మందమర్రి, నేటిధాత్రి: కార్మిక శాఖ మంత్రి ఇలాకాలోనే రోడ్డున పడ్డ కార్మికులు... కార్మికుల ఓట్లు తప్ప, 220 కుటుంబాల గోస పట్టదా. పోరాటంలో భాగంగా 3వ రోజు బిక్షటన చేసిన ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు. అధికారులు, పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే ప్రజా పోరాటంగా ముందుకు వస్తాం. దూలం శ్రీనివాస్ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు. తొలగించిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను తిరిగి విధిలోకి తీసుకోవాలని

ఎస్సీ కేఎస్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం మూడవ రోజుకు చేరుకుంది. పోరాటంలో భాగంగా మందమరి ఏరియాలోని మార్కెట్ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ, కార్మికులు ప్రజలకు తమ గోడును తెలియజేశారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడమే కాకుండా పోరాటానికి అండగా నిలబడుతామని బరోసా కూడా ఇవ్వడం జరిగింది . అనంతరం దూలం శ్రీనివాస్ ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గారి ప్రాంతంలోనే పెద్ద ఎత్తున 220 మంది కార్మికులను టెండర్ పేరుతో తొలగించి రోడ్డున పడేసి, రెండు నెలలు కావస్తున్నా కార్మిక శాఖ మంత్రి గారు ఇప్పటి వరకు స్పందించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అలాగే అధికారులు సైతం వారి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చాడానికే టెండర్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. 12 సం"రాలుగా సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు తమ యవ్వనాన్ని, అనుభవాన్నే కాకుండా వాళ్ల విలువైన భూములను సైతం కొల్పోయిన వారి పట్ల అధికారులు ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు గా గుర్తు చేస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలోనే పూర్తిస్థాయిలో అందర్నీ తీసుకోవాలని కోరుకుంటున్నాం. లేదంటే ఈ కార్మికుల పోరాటానికి ప్రజల మద్దతును పూర్తిస్థాయిలో కూడగట్టి ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా ముందుకు తీసుకు రావడానికి కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులుగా ముద్దన నాగరాజుఎన్నిక.

చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రములోని మార్కెట్ యార్డ్ లో బుధవారం రోజున చిట్యాల మండలం ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా ముద్దన నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్ హాజరైనారు. వీరి ఆధ్వర్యంలో మండల ఉపసర్పంచ్ల ఫోరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు,గౌరవ అధ్యక్షులుగా పులి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారేపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఏ కుఅనిల్,కార్యదర్శిగా తిరుపతి,కోశాధికారిగా మర్రి సమ్మక్క,అధికార ప్రతినిధిగా నర్సింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్ల అశోకుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు వెంకటేష్ గౌడ్, మేకల శ్యామల గడ్డం రాములు కందికొండ సదయ్య చింతల లక్ష్మి బండారు సుజాత కర్రే స్వప్న బండి చంద్రమౌళి దాసరపు శ్వేత సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలంలో అన్ని గ్రామాల నుండి కంటి పొరలు ఉ శుక్లాల సమస్యతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవాలనే వారికోసం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ భూపాలపల్లి లో బస్సు ఏర్పాటు చేసి వారందరినీ కరీంనగర్ లోని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించనున్నారు తేదీ ఏప్రిల్ 13/2026 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు భూపాలపల్లి, కిరణ్ హాస్పిటల్ ముందు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల భవనం వద్దకు బస్సు వస్తుంది కావున వచ్చేవారు ఉదయం 9 గంటల వరకు అక్కడికి రాగలరు ఈ నెంబర్కు ఫోన్ చేసి మీ పేరును నమోదు చేసుకోగలరు 9440903023 ఇతర ఏ జిల్లాల నుండైనా ఆపరేషన్ కోసం రావచ్చు వేరే జిల్లాల నుండి వచ్చేవారు ఫోన్ చేసి డైరెక్ట్ గా కరీంనగర్ హాస్పిటల్ దగ్గరికి రాగలరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9440903023 వెంట తీసుకరావాల్సినవి ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్ లు (3) కలర్ ఫోటోలు (3) ఒక జాత బట్టలు, ఒక చెద్దర్, పేషెంట్ తో వచ్చేవారు ఒక చద్దర్ తెచ్చుకోవాలి,అలాగే ఒక వాటర్ బాటిల్ తీసుకొని రాగలరు ఆపరేషన్ చేయించుకునే వారు రెండు రోజుల నుండి మద్యం మానివేయాలి

మహాత్మ జ్యోతి భా పులే జయంతి ఉత్సవాల సందర్భంగా కమిటీ ఏర్పాటు

యాదాద్రి, నేటిధాత్రి: ఈ నెల 11 న జరుగబోయే మహాత్మ జ్యోతి భా పులే జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని (చాళుక్య రాఘవేంద్ర) హోటల్లో పూలే జయంతి ఉత్సవాల కమిటీ నీ అన్ని పార్టీల, కుల సంఘాల, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకటించటం జరిగింది.జ్యోతి భా పులే జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలు గా పట్టణ మున్సిపల్ "చైర్ పర్సన్" శ్రీ మతి "తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్" గారిని, గౌరవ సలహాదారులుగా, పొత్నక్ ప్రమోద్ కుమార్, అతికం లక్ష్మి నారాయణ గౌడ్,పెంట నరసింహ, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, గొట్టిపముల బాబురావు, మాటూరి అశోక్, కొత్త బాలరాజు, మాటూరి బాలేశ్వర్.కన్వీనర్: కొత్త నరసింహ స్వామి, కో కన్వీనర్లుగా దేవరకొండ నర్సింహ చారి, దరిపల్లి ప్రవీణ్ కుమార్, పంచేద్దుల బల్ రామ్, పిట్టల బాలరాజు, సబంకర్ వెంకటేష్, బెండ శ్రీకాంత్, సిరికొండ శివకుమార్, యేషాల అశోక్, మాయ కృష్ణ, జిన్న మల్లేష్, కూర శివ కుమార్, రత్న పురం పద్మ , సిద్దుల పద్మ,లను నియమిచకోవటం జరిగింది. ఇట్టి సమావేశంలో అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, కలిసి పాల్గొని, పూలే ఉత్సవాలను జయప్రదం చేయాలని, జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో జరగబోయే జయంతికి పార్టీలకతీతంగా బీసీ ప్రతినిధులందరూ, బీసీ కుల సంఘాల నాయకులందరూ, బీసీ విద్యార్థులు బీసీ ఉద్యోగులు బిసి మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరింది. ఈ కార్యక్రమంలో వివిధ బిసి కులాలకు చెందిన నాయకులు అన్ని రాజకీయ పార్టీల బిసి ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

అయినవోలులో వెటర్నరీ సేవలు లేవా వైద్యులు రారా

దర్శనమిస్తున్న ఖాళీ గోడలు మూసివేసిన తలుపులు.... మౌనంగా బాధపడుతున్న పశువులు

అయినవోలు, నేటిధాత్రి: అయినవోలు మండల కేంద్రంలో ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రి ఉన్నా, అందులో వైద్యులు, వైద్య సేవలు మాత్రం కనిపించడం లేదు. గత కొంతకాలంగా ఆసుపత్రి తలుపులు మూసివేసినట్టే కనిపిస్తున్నాయి. పశువులకు అనారోగ్యం కలిగితే రైతులు ఆశగా ఆసుపత్రి వద్దకు తీసుకెళ్తున్నారు. కానీ అక్కడ వైద్యుడు లేకపోవడం, సిబ్బంది కనిపించకపోవడంతో నిరాశగా వెనుదిరగాల్సి వస్తోంది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుంది. పాలు, పశువుల పెంపకం, వ్యవసాయ పనుల్లో వాటి ఉపయోగం ఎంతో ఉంది. అలాంటి పరిస్థితుల్లో వెటర్నరీ సేవలు అందుబాటులో లేకపోవడం రైతులకు పెద్ద నష్టం. చిన్న వ్యాధి పెద్ద సమస్యగా మారి పశువుల ప్రాణాలకే ముప్పుగా మారుతోంది.ప్రభుత్వం పశుసంవర్ధక రంగానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటిస్తూనే, నేలస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఆసుపత్రి ఉందిగానీ, వైద్యుడు లేడు. భవనం ఉందిగానీ, సేవలు లేవు. ఇది వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం.ప్రతిరోజూ పశువులను తీసుకెళ్లి తిరిగి ఖాళీ చేతులతో వస్తున్న రైతుల బాధ ఎవరికి కనిపించదు? అత్యవసర సమయంలో కూడా వైద్యుడు అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, వెటర్నరీ డాక్టర్‌ను నియమించడం, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయడం అత్యవసరం. లేదంటే ఈ నిర్లక్ష్యం పశుసంపదపై, రైతుల జీవనోపాధిపై తీవ్రమైన ప్రభావం చూపే ప్రమాదం ఉంది.ఇప్పటికైనా అధికారులు మేల్కొని, మూసివేసిన తలుపులు తిరిగి తెరుచుకునేలా చర్యలు తీసుకుంటారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అన్నది స్థానిక ప్రజల ప్రశ్న.

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ముందు నిరవధిక సమ్మె

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేయడం జరుగుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని చెప్పి మోసం చేసింది ఎన్నికల సమయం లో ఇప్పుడు అధికారం లో వున్నా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మేము అధికారం లోకి వచ్చాక ఎలక్రిసిటీ డిపార్ట్మెంట్ లో వున్నా 23వేల మంది ఆర్టిజన్ కార్మికులను పేర్మినెంట్ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం చేసినట్టే ఇ ప్రజా ప్రభుత్వం కూడా మోసం చేసింది. దీనిలో భాగంగా గత నెల 17వ తారీకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా నే ఇ రోజు కే టి పి పి ప్రధాన గేటు ముందు ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చెయ్యడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎస్ సతీష్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, చింత ఎల్లయ్య, ప్రశాంత్ మరియు కేటీపీపీ జేఏసీ నాయకులు ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

ఈనెల 18న హైదరాబాదులో జరుగునని పిలుపునిచ్చిన ఉద్యమకారుల జిల్లా పురం అధ్యక్షులు సంజీవరెడ్డి

జమ్మికుంట, నేటిధాత్రి: జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులతో ప్రత్యేక సమావేశాన్ని తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న హైదరాబాదులోని తారనాక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ విజయశాంతి హాజరవుతున్నట్లు తెలిపారు కావున ఈ ప్రాంత ఉద్యమకారులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంల కప్పల.పోచయ్య నాగంపేట సర్పంచ్ జక్కె కిరణ్ తనుగుల సర్పంచ్,కొండా.అర్జున్ వావిలాల సర్పంచ్,రాసపెల్లి.సదానందం శంభునిపల్లి సర్పంచ్,T.శ్రీనివాస్ గౌడ్ టేకుర్తి సర్పంచ్,ముదెడ్ల.కుమారస్వామి చిన్న కోమటిపల్లి సర్పంచ్, M.వెంకటరెడ్డి x సర్పంచ్ శంభునిపల్లి,బొమ్మకంటి.మహేంద్రచారి x ఎంపీటీసీ వావిలాల,చిన్ని కృష్ణా రెడ్డి x సర్పంచ్ నాగంపేట,CH.రామస్వామి x సర్పంచ్ తనుగుల,Y.రవీందర్ x సర్పంచ్ శాయంపేట,M.వెంకటరెడ్డి x సర్పంచ్ శంభునిపల్లి,బొమ్మకంటి.మహేంద్రచారి,x ఎంపీటీసీ వావిలాల,చిన్ని కృష్ణా రెడ్డి x సర్పంచ్ నాగంపేట,CH.రామస్వామి x సర్పంచ్ తనుగుల,Y.రవీందర్ x సర్పంచ్ శాయంపేట, D.సంజీవ్ తనుగుల,B.శంకర్ వావిలాల,K.మల్లారెడ్డి వావిలాల,పంజాల.కుమారస్వామి, ఆరెడ్డి.కృష్ణారెడ్డి, మాటేటి.సమ్మయ్య, MD.అబ్బాస్ అలీ, B.కొమురయ్య, ఓరుగంటి. హేమచందర్ రావుతదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి ఆందోళన చేసిన న్యాయవాదులు.

కోదాడ, నేటిధాత్రి: ఏపీలో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య హత్యను నిరసిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని న్యాయవాది కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు నాగార్జున, సుధాకర్ రెడ్డి, రంగారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, హేమలత, రంజాన్ పాషా, నాగుల్ పాషా,హనుమంతరావు, పెద్దబ్బాయి, అబ్దుల్ రహీం,ఉయ్యాల నరసయ్య, రియాజ్, తాటి మురళి, రమేష్ బాబు, శరత్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపు లో ఫ్రూట్స్ పంపిణీ

యాదగిరిగుట్ట, నేటిధాత్రి: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో12వ వార్డు కౌన్సలర్ బబ్బురి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ లో భాగంగా చికిత్స కొరకు వచ్చిన వారికి కోమటిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో యువసేన జిల్లా నాయకుడు దార నవీన్ చికిత్స కొరకు వచ్చిన వారికి పండ్లు పంపిణి చేయడం జరిగింది. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, పన్నెండవ వార్డు కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్ మరియు తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ సాధునేని ధనలక్ష్మి మధుకర్ దార నవీన్ గారిని శాలువాతో సన్మానించారు.

అక్రమ మట్టి తవ్వకం అడ్డుకట్ట జేసీబీ,6 ట్రాక్టర్లు సీజ్

ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా మట్టి తరలింపు... ఏడుగురు నిందితులపై కేసు నమోదు డ్రైవర్లు అదుపులో

గీసుగొండ, నేటిధాత్రి: అక్రమ మట్టి తవ్వకాలపై అడ్డుకట్ట వేస్తున్నట్లు గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.గీసుగొండ మండలం చంద్రయ్యపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టితవ్వి తరలిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జేసీబీ సహాయంతో మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి ఒక జేసీబీ, ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ ఘటనలో సంబంధిత డ్రైవర్లు మరియు బాధ్యులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అక్రమ మట్టి తవ్వకం చేస్తున్న ఏడుగురు నిందితులను గుర్తించమని తెలిపారు.నిందితులల్లో గండికోట సతీష్, గాడుదుల రాజకుమార్, గాడుదుల శ్రావన్ కుమార్, కుప్పాల శ్రీనివాస్, కుప్పాల అజయ్, తోట పరుషరములు, గాడుదుల బాలరాజు లను అదుపులోకి తీసుకున్నట్లు ఈ మేరకు గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

బస్ షెల్టర్ ప్రారంబించిన మంత్రి ఎమ్మెల్యే ఎంపి

వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ప్రారంభోత్సవ లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీవారి ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మేగారెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎల్ ఎన్ మాదవి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత రమేష్ డి పో మేనేజర్ ఆర్ టి సి అధికారులు న్యాయ వాది దార వెంకటేష్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ పిన్నం నరేందర్ ఆర్యవైశ్య మహిళా సంఘము అధ్యక్షురాలు పిన్నం వసంత వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి తదితరులు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ భద్రత స్కీమ్ చెక్కు అందజేత.

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్

సూర్యాపేట, నేటిధాత్రి: సూర్యాపేట జిల్లా పోలీస్ ఏఎస్పై గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల ఆకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన ఏఎస్పై కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కు ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందన్నారు. సత్యనారాయణ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నేటిధాత్రి: ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా

గాంధీ బాలికల విద్యాలయం, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, విద్యార్థుల గదులు, వంటశాల, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టిందని, విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి

తొర్రూర్, నేటిధాత్రి: బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి, జక్కా ఇంద్రసేనారెడ్డిలు బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన పులుగుజ్జా అనూష(25), ఎర్రబోయిన లింగయ్య(90), బొంత రాజు(30)లు వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. అనంతరం మూడు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున 75 కేజీల బియ్యం, ఒక్కొక్కరికి రూ. 3 వేల చొప్పున రూ. 9 వేల రూపాయలు నగదు అందజేశారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. పేద బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సదాకర్, మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, హరిపరాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 1వ వార్డు మెంబెర్ తోట అశోక్, 4, 6వ వార్డు సభ్యులు రామగిరి రమ సురేష్, వల్లపు సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకటరెడ్డి, చిరబోయిన కృష్ణ యాదవ్, వల్లపు రాఘవులు, లింగన్న, పనికర కొమురయ్య, దాసరి సాగర్, మహంకాల సంపత్, శనిగరం శివశంకర్, వెంకన్న, మురళి, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గద్దల వరశురాములు, గ్రామ యూత్ అధ్యక్షులు గద్దల మధుకర్, వెంకన్న, లింగన్న, నాగన్న, ప్రశాంత్, ముకేశ్, మురేష్, సాగర్, రామకృష్ణ, యర్రం రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాత శిశు సంరక్షణకు కృషి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నేటిధాత్రి: ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వంహొప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి

కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణం లో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిహొహొదిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం.

కోదాడ, నేటిధాత్రి: నేడు కోదాడ అవుట్ డోర్ సబ్ స్టేషన్ నుంచి 11 కెవి కోదాడ టౌన్ 4 ఫీడర్ ఇండోర్ సబ్ స్టేషన్ నుంచి 11 కె.వి హుజూర్నగర్ క్రాస్ రోడ్ ఫీడర్ బాలాజీ నగర్ లోని 11కెవి ఉత్తమ్ పద్మావతి నగర్ ఫీడర్ అత్యవసరంగా లైనుకు తగులుతున్న చెట్లను తొలగించడంతోపాటు పాత వైర్లను తీసి కొత్త వైరు మరమతుల కారణంగా గురువారం ఉదయం 8 గంటల మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండును. ఈ విద్యుత్ అంతరాయం గణేష్ నగర్, సాయి నగర్, విజయవాడ రోడ్, శ్రీరంగాపురం, అశోక్ నగర్, అల్వాల పురం, శ్రీనివాస నగర్, ఆజాద్ నగర్, గాంధీనగర్, బంజారా కాలనీ, టీచర్స్ కాలనీ, శ్రీమన్నారాయణ కాలనీ హుజూర్నగర్ రోడ్డు ఏరియా ఉత్తమ్ పద్మావతి నగర్ బాబు నగర్ ఏరియా వాళ్లకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోదాడ టౌన్ ఏ ఈ బానోతు నరసింహ నాయక్ తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ లో డిప్యూటీ మేయర్ కు చాంబర్ కేటాయించడం సిగ్గుచేటు.

బిఆర్ఎస్ విధానాలు బిజెపి అవలంబిస్తుంది- సిపిఐ

కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ నగర పాలక సంస్థలో మార్పు తెస్తామని చెప్పినటువంటి బిజెపి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ అవలంబించినట్టుగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభించుకోవడం చూస్తుంటే అవినీతికి బిజెపి కూడా ఏంతక్కువ కాదని నిరూపించుకుంటుందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్సులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు విమర్శించారు. నగరపాలక సంస్థలో మున్సిపల్ కమిషనర్ బిజెపికి అనుకూలంగా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. గతంలో మున్సిపల్ లో డిప్యూటీ మేయర్ ఛాంబర్ ను ఏర్పాటు చేస్తే బిజెపి పార్టీతీవ్రంగా వ్యతిరేకించి పోరాటాలు చేసిందని కానీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం గత పాలనలో అవలంబించిన విధానాలే బిజెపి కూడా అవలంబించడం దుర్మార్గమైన చర్యని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర మంత్రిని అడ్డుపెట్టుకొని డిప్యూటీ మేయర్ చాంబర్ ఏర్పాటు చేశారని ఇప్పుడు కేంద్రమంత్రినీ అడ్డుపెట్టుకొని ఏర్పాటు చేశారని వారికి వీరికి ఏమీ తేడా లేదని అధికార దాహం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రథమ పౌరుడైన మేయర్ మాత్రమే చాంబర్ ఉండాలని డిప్యూటీ మేయర్ కు ఛాంబర్ ఉండాలని ఏనిబంధనలో లేదని కానీ ప్రజాధనం కోల్లగొట్టడానికి బిజెపి నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడాలని చూస్తుందని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై, డిప్యూటీ మేయర్ చాంబర్ ఏర్పాటుపై సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

రాష్ట్రంలో విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, నేటిధాత్రి: బుధవారం జంగేడు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మౌలిక వసతుల కల్పన కోసం రూ. 38 లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని జంగేడు, ఘనపూర్, రేగొండ, టేకుమట్ల మండలాలలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకులాల అభివృద్ధికి రూ. 2 కోట్ల 38 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో గురుకులాల్లో ప్రహరీ గోడల నిర్మాణం, లైటింగ్ సదుపాయాల ఏర్పాటు, గ్రౌండ్ లెవలింగ్, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మతులు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పనులన్నీ వేసవి సెలవుల్లో పూర్తిచేసి పున ప్రారంభం నాటికి పాఠశాలలు మరింత సదుపాయాలతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి జూన్ 12 నాటికి విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్, పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ద్వారా ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. 14--15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, షూస్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోస్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ శ్వేత ప్రభాకర్ కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి ఈశ్వరి కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ రావు పేట లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ

సర్పంచ్ పూజారి రాజేందర్

గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో గ్రామ సర్పంచి పూజారి రాజేందర్ ఆధ్వర్యంలో సర్పంచి మాట్లాడుతూ పశువుల గాలికుంటు నివారణను అరికట్టాలని వారన్నారు పశువులు అంతరించి పోతున్నాయి తారుణంలో వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది పశువుల పెంపకాలను అభివృద్ధి చేసుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వంలో పశువుల ఆరోగ్య సమస్యలతో మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆకుల దామోదర్ మాజీ సర్పంచ్ మోహన్ పాల్గొన్నారు

కొత్త సబ్ స్టేషన్ లకు స్థల పరిశీలన సూపరింటెండిశీ గ్.బిక్షపతి

తంగళ్ళపల్లి, నేటిధాత్రి: ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలోని కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తూ. రామన్నపల్లెతో పాటు బదనపల్లి బస్వాపూర్. రామోజీపేట. పరిసర గ్రామాలకు నాణ్యమైన మెరుగైన విద్యుత్.సరఫరా అందించగల.మని తెలుపుతూ ఉప.కేశీద్రం వలన ప్రస్తుతం ఉన్న నేరెళ్ల లక్ష్మీపూర్ మరియు తంగళ్ళపల్లి ఉప కేంద్రాలకు భారం తగ్గుతుందని తెలియజేశారు. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని రామణపల్లె గ్రామంలో. ప్రతిపాదిత.33/11. చెవి కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడంతో పాటు విస్తరణ భౌగోళిక పరిస్థితులను సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన సదుపాయాలు విద్యుత్తు లైన్లో కనెక్టివిటీ వంటి అంశాలను ఆయన సమీక్షించారు. భవిష్యత్తు అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ను ప్రణాళిక బద్ధంగా నిర్మించినట్లు అవసరమైన అన్ని సాంకేతికత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని. ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే తంగళ్ళపల్లి మండలంలోని పాపాయిపల్లి గ్రామంలో.33/11. కెవి. సబ్. స్టేషన్.మంజూరు చేయబడిందని ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన తర్వాత పాపయ్యపల్లి గ్రామంతో పాటు తాడూరు గోపాలరావుపల్లి బేశీద్రం పల్లి గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించబడుతుందని. తెలియజేస్తూ. నిర్మాణ పనులు. త్వరగా పూర్తి చేసేందుకు. చేసేందుకు భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని మరో సబ్ స్టేషన్ మంజూరు చేయబడిందని చుట్టు పక్కల గ్రామాలకు విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని వివరించారు దాదాపు .7.కోట్లతో సబ్ స్టేషన్.లా నిర్మాణం చేపడుతున్నామని ఈ సందర్భంగా. చ్రీ.ణ.జ.ూ. సిరిసిల్ల సూపరిండెంట్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత సిరిసిల్ల డివిజన్ ఇంజనీర్. అంజయ్య.ూ.ణ.జు .గోపీనాథ్. ూ.జు. మధుకర్. గ్రామ సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి అనిల్. ఉపసర్పంచ్ గణపురం శ్రీనివాస్. ఆత్మకూరి రంగయ్య గ్రామ రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరికోల్ గ్రామంలో వి.సి.పి.సి కమిటీ

నడికూడ, నేటిధాత్రి: మండలంలోని వరికోల్ గ్రామంలో వి.సి.పి.సి (విలేజ్ చైల్డ్ ప్రొటెక్ట్ కమిటీ) బాలల పరిరక్షణ కమిటీ వేయడం జరిగింది. జీరో నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి సమస్యలు కుటుంబ పరంగా గాని, సమాజపరంగాని, శారీరక, మానసిక ఇబ్బందులు వచ్చినప్పుడు వి.సి.పి.సి కమిటీ పరిష్కరిస్తుంది. బాలలకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఈ నంబరు సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడును. ఈ కార్యక్రమానికి బాలల సంరక్షణ కమిటీ మెంబర్ గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి, గ్రామ కార్యదర్శి సాంబశివరావు, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాస్, హెడ్మాస్టర్, స్కూల్ యాజమాన్యం బాలల సంరక్షణ కమిటీ మెంబర్ దామోదర్ ఐ.సి.పి.సి.ఓ లు సుజాత, 1098 రజిత కౌన్సిలర్, ఏఎన్ఎం ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. అలాగే బేటి పడావో బేటి బచావో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి, మానస జండర్ స్పెషలిస్ట్, అంగన్వాడీ టీచర్స్ డీ.పూలరాణి, బి. సుమలత, పి.రజిత, వి. సుజాత, జి.రజిత తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

నడికూడ, నేటిధాత్రి: పరకాల లోని లలితా కన్వెన్షన్ హాల్ లో బూర మంజుల-బాబు గౌడ్ ల పుత్రిక సింధుజ- అఖిల్ సాయి గౌడ్ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుర్ల సంతోష్ రావు, వరికెల కిషన్ రావు, కిషన్ రావు, జూపక భాస్కర్, వాసు దేవ రెడ్డి, సత్యం, దేవేందర్, బండి రవి, బూర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు సమయం కేటాయించాలి

▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నేటిధాత్రి: వైద్య వృత్తి సవాళ్లతో కూడుకుందని,ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి,ప్రభుత్వ వైద్య కళాశాల

ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి వైద్య విద్యార్థుల కొరకు క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతినిత్యం క్రీడలకు కొంత సమయం కేటాయించాలని తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం 3 బస్సులను ఏర్పాటు చేసిందని, వైద్య విద్యార్థుల క్షేత్ర పర్యటనలు, ప్రాథమిక,సామాజిక ఆసుపత్రుల సందర్శన,ఇంటర్న్ షిప్ కొరకు ఈ బస్సులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 సం.ల నుంచి 15 సం.ల వరకు ఉపయోగంలో ఉంటాయని తెలిపారు.వైద్య విద్యార్థులు ప్రత్యేక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.వైద్య విద్యార్థులు క్రీడలు,చిత్రలేఖనం,సంగీతం ద్వారా తమ ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు.విద్యార్థుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం క్రీడా సామాగ్రిని కేటాయించిందని,విద్యార్థులు వైద్య విద్యతో పాటు క్రీడలు, ఇతర సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, విద్యపై మరింత ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వెంటపడి వేధిస్తే ఉపేక్షించేది లేదు

▶▶అమ్మాయిలు వేధింపులకు గురైతే నిర్భయంగా పిర్యాదు చేయండి... ▶▶ప్రేమ-పెళ్లి పేరుతో యువతిని వేధిస్తున్న యువకుడు అరెస్ట్,రిమాండ్‌కు తరలింపు... ▶▶సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి....

సిరిసిల్ల, నేటిధాత్రి: ఒక యువతిని రుద్రంగి కి చెందిన సింగారపు గణేష్ అనే వ్యక్తి పరిచయం చేసుకుని ఆమెతో మాట్లాడుతు ప్రేమిస్తున్నని తనని పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడని ఆ యువతి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని గణేష్ ని ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ప్రేమ--పెళ్లి పేరుతో వెంటపడడం, ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. వేధింపులకు గురైన యువతులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో పోరాటాల నిర్మాణం సులభతరం

శ్రీరాంపూర్, నేటిధాత్రి: సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పోరాటాలను నిర్మించడం సులభతరమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు పోతుల కిష్టయ్య అన్నారు. ఈనెల 10, 11 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే అరుణోదయ సాంస్కృతిక సమాక్య రాష్ట్ర ఏడో మహాసభలను విజయవంతం చేయాలని, ఏరియాలోని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్బికేఎస్) కార్యాలయంలో బుధవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. నాడు శ్రీకాకుళం గోదావరి లోయ రైతాంగ, ప్రతిఘటన, పోరాటంలో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలలో , పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు, దోపిడి, పీడన అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా జరిగే అనేక పోరాటాలలో డప్పుల దరువులతో

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పాటలతో ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాలను నిలబెట్టిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. అనేక సామాజిక కార్యక్రమాలలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య పాటల ద్వారా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఘనత ఉందన్నారు. ఈ సంస్కృతిక ఉద్యమంలో గరికపాటి రాజారావు, మొదలుకొని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరు వెంకటేశ్వరరావు అరుణోదయ రామారావు పల్సా భిక్షం, వై వెంకన్న, కోడి రాములు, సుబ్బారావు, లాంటి అనేకమంది అమర కళాకారులను స్మరిస్తూ (గుర్తు) చేసుకుంటూ అరుణోదయ లక్ష్యంతో ఏకీభవించే సంస్థలను ఐక్యం చేస్తూ కలిసి వచ్చే సంఘాలతో ఐక్య కార్యాచరణ సాగిస్తుందని అన్నారు.ఈ సందర్భాలలో గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుటకు అరుణోదయ తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను జరుపుకుంటున్నామన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న విప్లవ కళాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సునర్కార్. శేఖర్, జిల్లా నాయకులు బండారి రాజు, పులి మొగిలి, సతీష్, రమేష్, పాల్గొన్నారు.

ఆడపిల్ల పుట్టిన సందర్భంగా రక్తదానం చేసిన యువకుడు

విష్ణు ని అభినందించిన ఆసుపత్రి సిబ్బంది

పరకాల, నేటిధాత్రి: నడికూడా మండలం మండలం కౌకొండ గ్రామానికి చెందిన పెద్ద వేకల విష్ణు తన కుటుంబంలో ఆనందకరమైన సందర్భాన్ని సేవా కార్యక్రమంగా మార్చి ఆదర్శంగా నిలిచారు.రెండవ కాన్పులో ఆడపిల్ల జన్మించిన సందర్భంగా పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ మరియు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ విష్ణును అభినందిస్తూ, సమాజంలో ఇలాంటి సేవా భావం పెరగాలని ఆకాంక్షించారు.ఆనందాన్ని పంచుకోవడం మాత్రమే కాకుండా, అవసరంలో ఉన్న వారికి ప్రాణాధారంగా నిలిచే రక్తదానం చేయడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు.విష్ణు చేసిన ఈ చర్య స్థానిక ప్రజల్లో మంచి సందేశాన్ని ఇచ్చింది. ప్రత్యేక సందర్భాల్లో రక్తదానం చేయడం ద్వారా మరెంతోమందికి ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు తెలిపారు.

మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

▶▶మహిళల అభివృద్ధికి పథకాలు అమలు... ▶▶ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.... ▶▶ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత మాతృ దినోత్సవం, అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, నేటిధాత్రి: మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ

కార్యకర్తలు సమన్వయంతో మహిళలకు సేవలు అందించాలని, పోషకాహారం పక్కాగా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారం పై మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తూనే అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మందులను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లో అంగన్వాడి కేంద్రాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రిలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలలతో సమానంగా బాలికల జననాలు నమోదు అయ్యేలా సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతమైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా రెడ్డి,వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు.మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇల్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా

వి.కోటలో ఎమ్మెల్యే అమర్ విస్తృత పర్యటన

▶▶రూ. 2 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... ▶▶ఘన స్వాగతం తెలియజేసిన గ్రామస్తులు.. ▶▶అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ సమస్యలను తెలుసుకుంటూ సాగిన పర్యటన...

పలమనేరు, నేటిధాత్రి: పలమనేరు నియోజకవర్గం వీ.కోట మండలంలో శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని గోనమాకుల పల్లె, కృష్ణాపురం పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఆయన పర్యటించి ఇప్పటిదాకా రూ. 2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా కృష్ణాపురం టోల్ గేట్ వద్ద జనసైనికులు భారీ గజమాలతో ఆయన సత్కరించి అపూర్వ స్వాగతం తెలియజేశారు. అక్కడినుంచి తొలుత గోనమాకుల పల్లె ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గోనమాకుల పల్లె నుంచి ఎస్. బండపల్లి వరకు 31 లక్షలతో మరియు రూ.15 లక్షలతో గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం మరిమాకులపల్లిలో రూ. 15 లక్షలతోనూ, గోమాకులపల్లి నుంచి తెట్టు వరకు 58 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఇక అదే పంచాయతీలోని నామాల వంకలో 12 లక్షల తోనూ, చిన్న శ్యామలో రూ. 26.60 లక్షలతో, నాగిరెడ్డి పల్లిలో 16 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. మధ్యాహ్నం కృష్ణాపురం పంచాయతీలోని వెంకటపల్లిలో 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, మోట్లపల్లిలో 26 లక్షల తోనూ, కృష్ణాపురంలో 10 లక్షల తోనూ, మద్ధిరాలలో 8 లక్షలు, ఎడగురికి నందు 13 లక్షలు, దానమయ్య గారి పల్లెలో 8 లక్షలతో ఏర్పాటుచేసిన సిసి రోడ్లకు శిలాఫలకాలను వేసి ఆయన ప్రారంభించారు. ఇలా రెండు పంచాయతీల పరిధిలో సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో సమస్యలపై ఆరా...గోనమాకులపల్లి,కృష్ణాపురం పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గోనమాకుల పల్లె పాఠశాలలో ఆర్వో ప్లాంట్ తో పాటు,గేటు ఏర్పాటు చేయించాలని విద్యార్థులు ఎమ్మెల్యేను కోరి వినతిపత్రం అందజేశారు. బండపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సమావేశాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయించాలని మహిళలు ఆయనకు విజ్ఞప్తి చేశారు. తెట్టు గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయించాలని, దెబ్బతిన్న డ్రైనేజీని బాగు చేయించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన గ్రామస్తులకు వివరించారు. దీంతో ప్రతి ఇంటికి శుద్ధ జలాలతో పాటు గ్రామ గ్రామానికి రోడ్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇంకా గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉంటే తప్పక వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్ర నాయుడు, రాంబాబు, రంగనాథ్, కిషోర్ గౌడ, విష్ణువర్ధన్ రెడ్డి, కుట్టి , ఈశ్వర్ గౌడు, సుబ్రమణ్యం శెట్టి, గిరిబాబు, గజేంద్ర, చౌడప్ప, ధీరజ్,శబరీష్, సతీష్, మురుగేష్, లక్ష్మణ్ లతో పాటు గోనమాకుల పంచాయితీ నాయకులు నేతాజీ నాయుడు వెంకటేష్, రవీంద్ర, శివ, శేషారెడ్డి సురేష్, కృష్ణాపురం పంచాయతీ నాయకులు శ్రీరాములు రెడ్డి,, ప్రకాష్, సుబ్బన్న, సురేష్, మూర్తి మరియు జనసేన నాయకులు దిలీప్ కుమార్, బాబు, నాగరాజు రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు

▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నేటిధాత్రి: నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల

భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మంచిర్యాల, బెల్లంపల్లి,జైపూర్ ఎ. సి. పి.లు ప్రకాష్,కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ,రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు,విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి మండలానికి పోలీసు,రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని,వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు.గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.నకిలీ,నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని,క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.పోలీసు,రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని,జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు,పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు.లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని,రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు.డిసిపి మాట్లాడుతూ గత సంవత్సరము జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని,సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ,వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారులు, ఏ డి ఏ లు,ఎస్ఐలు,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డిపో కమిటీ సమావేశం.

ఈడిని సత్కరించిన యూనియన్ సభ్యులు

కోదాడ, నేటిధాత్రి: టీజీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డిపో కమిటీ సమావేశం స్థానిక సిపిఐ భవన్లో బుధవారం నిర్వహించుకోవడం జరిగినది. అనంతరం కార్మికుల సంక్షేమం కోసం ఈడి కుషుర్ షఖాన్ ని కోదాడ డిపో మేనేజర్ కార్యాలయంలో టిజిఎస్ ఆర్టిసి కోదాడ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారు కోదాడ డిపోలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆర్ఎం జాన్ రెడ్డి, రీజనల్ అధ్యక్ష,కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు,కోదాడ డిపో కమిటీ సభ్యులు కేవి రత్నం, అంజలి, రాంబాబు, రాంమూర్తి, సంజయ్ గాంధీ, జ్యోతి, భాగ్యారావు, శ్రీను, పెయింటర్ శ్రీను, భిక్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి 9
NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

ఆహ్వానం

పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

కాన్పు సజావుగా జరగాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె
ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.

ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?

వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

అధిక బరువుతో బాధపడుతున్నారా..

అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ూ% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.



కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా..

ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి?

జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి.

బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

మెరుగైన ఆరోగ్యం కోసం ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు.

మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా



సమతులాహారం మితాహారం తగినంత నీరు తీసుకోవాలి మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్ ఆరోగ్యకర కొవ్వులు మనసుపెట్టి తినడం సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లింగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి

గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల రాళ్లదాడి

- గస్తీ పోలీసులు రావడంతో ముఠా పరార్
- ముఠాలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళలు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఒడిశా, బిహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండగులు పరారయ్యారు. ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు పోలీసులు సినీఫక్కీలో చేజింగ్ చేశారు. అయితే సుమారు 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు.
సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గత రాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయాణిస్తున్న సమయంలో ట్రాక్ పక్కన మాటు వేసిన గ్యాంగ్ ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్యాంగ్‌ను పట్టుకునేందుకు యత్నించగా, సుమారు 30 మంది గుంపు పోలీసులపైనే దాడికి యత్నించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను పోలీసులు రంగంలోకి దించారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేసినా, నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. అయితే ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వీరు బిహార్, ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అరెస్టయిన మహిళలు తాము రుద్రాక్ష మాలలు అమ్ముకునేందుకు వచ్చామని చెబుతున్నా, అర్ధరాత్రి వేళ రైలుపై దాడి జరగడానికి గల కారణాలపై సరైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన గ్యాంగ్ కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధారణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వవద్దని హెచ్చరించారు. రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానాస్పద కదలికలు ఉంటే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశామని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా? లేక దొంగతనాల కోసమేనా? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

వనపర్తిలో హరీశ్‌రావు సభకు అనుమతి రద్దు

హైకోర్టుకు వెళతామన్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనలో అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. పరిగి రైతుల పరామర్శకు వెళ్లిన బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు వనపర్తిలో మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ సభకు అనుమతులను రద్దు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండలంలోని గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా రైతులు గత 100 రోజులుగా దీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతుగా ఈ నెల 9వ తేదీన హరీశ్‌రావు బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరగా, ముందుగా అనుమతి లభించింది. అనుమతి రావడంతో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు సభ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అకస్మాత్తుగా గతంలో ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది. హరీశ్‌రావు సభకు అనుమతులు రద్దు చేయడంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టుకు వెళ్లి సభకు అనుమతులు తెచ్చుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతాంగం తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని, తాము కేసులు, బెదిరింపులకు భయపడితే తెలంగాణ వచ్చేది కాదని స్పష్టం చేశారు.

పటిష్టంగా రహదారుల నిర్మాణం

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్లకు పైగా రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి, దానికి అనుగుణంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించారు.
రహదారులు, భవనాలు, రవాణాశాఖలపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్‌హోల్ ఫ్రీ రోడ్లు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని సీఎం పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయంతో ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇదిలావుంటే, ఇటీవల తరచూ ప్రమాదాలకు గురవుతూ ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను అవసరమైతే భవిష్యత్తులో రద్దు చేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు గమ్యస్థానం చేరాల్సిన సమయాన్ని నిర్దేశిస్తాం. అంతకంటే ముందే వెళ్తే బస్సును సిటీలోకి అనుమతించం. 300 కి.మీ.లకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేట్ బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు తప్పనిసరిగా ఉండాలి. రాత్రిపూట డ్రైవర్ విశ్రాంతి కోసం ప్రత్యేక సీటు ఉండాలి. ఈ విషయాలను ప్రైవేట్ బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో సమీక్షించింది. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 40 కోట్లు మంజూరు చేసింది. 'డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికలను అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని మంత్రి వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది' అని ఆయన పేర్కొన్నారు.

క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి
- మూడు దశల్లో రూ. 160 కోట్లతో అభివృద్ధి పనులు

విజయవాడ, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడల వికాసానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.
లోకేశ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నిజమైన క్రీడాంధ్ర ప్రదేశ్‌గా మారడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ. 20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ. 20 కోట్లు, అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 160 కోట్లు మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభివృద్ధికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావాల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి, విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగవుతున్నాయని పేర్కొన్నారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియంను సుమారు రూ. 185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీగా మారనుందని, స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు కానుందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. మహిళా క్రీడాకారిణులను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. యువ అధికారుల పాత్ర ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి కీలకంగా మారిందని పేర్కొన్నారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ పాత్ర అత్యంత కీలకమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. దాని అభివృద్ధి కోసం సుమారు 20 సార్లు స్టేడియానికి వెళ్లి సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఎంపీ కోరినట్లుగా స్టేడియంలోని ఓ బ్లాక్‌కు మహిళా క్రీడాకారిణి పేరు పెడతామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం రూపురేఖలు పూర్తిగా మారిపోను న్నాయని వెల్లడించారు. అలాగే వచ్చే సంవత్సరం ఓ అంతర్జాతీయ క్రీడాకారుడిని స్టేడియానికి తీసుకువచ్చి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు.

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

- విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం
- తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అంశంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. కమిషన్ చెల్లుబాటు అంశంపై హైకోర్టు తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది.
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా, దాన్ని వాయిదా వేసింది. జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో నంబర్ 6 జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. పిటిషనర్ల వాదన ప్రకారం, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఆరోపించారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని కోర్టుకు విన్నవించారు. ఇదిలావుంటే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వాదించింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. పిటిషనర్లందరికీ నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో పిటిషన్లను కొట్టివేయాలని కోరింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై అత్యాచారం

- ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్ పలుమార్లు అఘాయిత్యం
- ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, నేటిధాత్రి:
బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. పైలట్ శిక్షణ కోసం వచ్చిన యువతిపై అదే సంస్థలో పనిచేస్తున్న ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్ అత్యాచారానికి పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఏవికన్స్ పైలట్ శిక్షణ సంస్థలో శిక్షణ పొందుతున్న యువతిపై, అక్కడే ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్న కేరళకు చెందిన నసీముద్దీన్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో దమ్మాయిగూడకు చెందిన మరో శిక్షణ ఇన్‌స్ట్రక్టర్ సల్మాన్ సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.
మాయమాటలతో యువతిని నమ్మబలికి, ఆపై అత్యాచారానికి పాల్పడి, వీడియోలు, ఫోటోలు తీసి పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరంతర వేధింపులతో బాధితురాలు శిక్షణను మధ్యలోనే ఆపేసినట్లు తెలిసింది. ఈ ఘటన బేగంపేట పరిధిలో జరగడంతో బాధితురాలు బేగంపేట పోలీసులను ఆశ్రయించింది. 2025 జనవరి నుంచి పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన బేగంపేట పోలీసులు నసీముద్దీన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసులో మరో నిందితుడి పాత్రపై కూడా విచారణ కొనసాగుతోంది.

తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు.. మరో యువకుడు మృతి



హైదరాబాద్, నేటిధాత్రి:
ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం మూడు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. భవిష్యత్‌పై ఎన్నో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు సహా ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సాగర్ రోడ్డులోని హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి ద్విచక్రవాహనాన్ని, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. అనంతరం వారిని సుమారు వంద మీటర్ల దూరం ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మరో యువకుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన కళాశాల విద్యార్థులు కారు డ్రైవర్‌ను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భారీగా పోలీసులను మోహరించడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులు, పోలీసుల మధ్య వాగ్వివాదం కూడా చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భవానీపూర్‌లో మమత నామినేషన్

- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
- 'నా జీవితం ఇక్కడే ప్రారంభమైంది' అని వెల్లడి

కోల్‌కతా, నేటిధాత్రి:
పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అన్నీ ఇక్కడినుంచే ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని తన నివాసం నుంచి అలీపూర్ సర్వే భవనం వరకు మమతా బెనర్జీ భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున టీఎంసీ మద్దతుదారులు పాల్గొన్నారు. అనంతరం ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపూర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని అన్నారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా పలువురి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో అర్థం కావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని మమత అన్నారు. భవానీపూర్ నుంచి మమతా బెనర్జీ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆమెకు కంచుకోటగా భావించే ఈ నియోజకవర్గంలో భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

ఎన్నికల సంఘంతో టీఎంసీ సమావేశం

రసాభాసగా ముగిసిన భేటీ

కోల్‌కతా, నేటిధాత్రి:
బెంగాల్‌లో బుధవారం తృణమూల్ కాంగ్రెస్ బృందం, ఎన్నికల సంఘం మధ్య జరిగిన సమావేశం రసాభాసగా ముగిసింది. కేవలం ఏడు నిమిషాల పాటు మాత్రమే కొనసాగిన ఈ సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ ఓబ్రాయన్ మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు అందజేశామని తెలిపారు. అదేవిధంగా, ఎన్నికల అధికారులకు భాజపాతో సంబంధాలున్న కొన్ని నిర్దిష్ట ఉదంతాలను కూడా ఆయన ముందుంచామని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం అధిపతి ఆగ్రహంతో తమను సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవాలని చెప్పారని టీఎంసీ ఆరోపించింది. మరోవైపు, సమావేశంలో టీఎంసీ నేతలే ఉద్రిక్తత సృష్టించారని ఎన్నికల సంఘం ఆరోపించింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతున్న సమయంలో టీఎంసీకి చెందిన ఓ ఎంపీ ఇతర ఎన్నికల కమిషనర్లపై కేకలు వేస్తూ, సమావేశాన్ని అడ్డుకున్నారని తెలిపింది. బెంగాల్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు, బెదిరింపులు, ప్రలోభాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. టీఎంసీ అధికారిక బృందంతో సమావేశం అనంతరం ఆ పార్టీకి ఎన్నికల సంఘం అల్టిమేటం జారీ చేసింది. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని సూచించింది. ఓటింగ్ సమయంలో బూత్ క్యాప్చరింగ్, బూత్ జామింగ్ వంటి ఓటర్లకు అంతరాయం కలిగించే చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది.

మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర

హైదరాబాద్, నేటిధాత్రి:
యుద్దానికి తాత్కాలికంగా బ్రేక్ పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

కేంద్ర మాజీమంత్రి మొహిసినా కిద్వాయ్ మృతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్రమంత్రి మోహ్సినా కిద్వాయ్ మరణించారు. వయస్సు రిత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె నొయిడాలోని మెట్రో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం తెల్లవారుజామున మరణించినట్లు కుటుంబసభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.00గంటలకు అంత్యక్రియలు జరపనున్నట్లు ఆమె అల్లుడు రజీ ఉర్ రెహ్మాన్ కిద్వాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వ హయాంలో కిద్వాయ్ పలు కీలకమైన శాఖల బాధ్యతలను చేపట్టారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యురాలిగాను పనిచేశారు. గతంలో ఆమె కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో,పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీలో కూడా సభ్యురాలిగా పనిచేశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999